ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 18 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 259 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## అల్లు అర్జున్ కేసులో ఊహించని ట్విస్ట్



## తెలంగాణలో రాష్ట్రపతి
# ద్రౌపది ముర్ము పర్యటన..
### హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఆంక్షలు..



**హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో పర్యటిస్తున్నారు. శీతాకాల విడిదిలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చారు. హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి సీతక్క, సీఎస్ శాంతికుమారి ఘన స్వాగతం పలికారు. ఈ నెల 21 వరకు హైదరాబాద్‌లోనే ఉంటారు రాష్ట్రపతి. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేస్తారు. ఈ నెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, పౌరులు హాజరవుతారు. ఈ నెల20న సికింద్రాబాద్‌లోని డిఫెన్స్ మేనేజ్‌మెంట్ కాలేజీని రాష్ట్రపతి సందర్శించనున్నారు. డిఫెన్స్ మేనేజ్‌మెంట్ కళాశాలకు రాష్ట్రపతి స్కాలర్స్ అవార్డును రాష్ట్రపతి ప్రధానం చేయనున్నారు. 21న ఉదయం 10 గంటలకు చాకలి ఐలమ్మ మహిళా

# అసెంబ్లీలో రగడ..
### నేతల మధ్య మాటల యుద్ధం



**హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)** తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్టుగా పరిస్థితి మారిపోయింది. అప్పులపై అధికార, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై సభలో రగడ చోటు చేసుకుంది. మంగళవారం ఉదయం అసెంబ్లీ మొదలవగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్‌బీఎమ్ రుణాలపై మాజీ మంత్రి హరీష్ రావు అడిగిన ప్రశ్నకు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 2024 నవంబర్ వరకు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,200 కోట్లు అని భట్టి తెలిపారు. అయితే భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై హరీష్‌రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల అప్పు ఉందనేది అవాస్తవమన్నారు. రూ.51 వేల కోట్ల అప్పు చేశామని ఒప్పుకున్నారన్నారు. ఇవాళ మరో రూ.3 వేల కోట్ల అప్పు తీసుకున్నారని.. ఒక్క ఏడాదిలో లక్షా 27వేల కోట్ల అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని తెలిపారు.



## కేటీఆర్ జైలుకు..
# వెళ్లక తప్పదు..
### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)** బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల దుస్తులు ధరించి అసెంబ్లీకి రావటంపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద చిట్ చాట్‌గా మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారాక రామావు చేసింది పెద్ద తప్పు అని, ఆయన జైలుకు వెళ్ళక తప్పదని అన్నారు. కేటీఆర్ ఏడేండ్ల వరకు జైల్లోనే ఉండాల్సి వస్తుందని, ఆయన చేసిన తప్పుకు బెయిల్ కూడా రాదని మంత్రి అన్నారు.



# అక్రమ కట్టడాలపై కొరఢా
### హైడ్రా కమిషర్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు..



# విచారణ జరపండి..
## ఏసీబీకి సీఎస్ లేఖ

**హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఈ-ఫార్ములా రేసులో అక్రమాలు జరిగాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు విచారణకు అనుమతించాలని ప్రభుత్వం జిష్ణుదేవ్ వర్మను అభ్యర్థించగా.. ఫార్ములా ఈ-రేస్‌పై విచారణకు తెలంగాణ గవర్నర్ నిన్న అనుమతిచ్చారు. ఈ నేపథ్యంలో ఈ కేసుపై విచారణ జరపాలని రాష్ట్ర సీఎం శాంతి కుమారి తాజాగా ఏసీబీకి లేఖ రాశారు. నిధుల దుర్వినియోగంపై విచారణ జరపాలని కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏసీబీకి లేఖ రాసిన సీఎస్%ొ% ఆ లేఖలో గవర్నర్ ఆమోద లేఖను కూడా జత చేశారు.



# మహిళలకు చీరలు
### పరిశీలించిన సీఎం రేవంత్



**హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)** రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేస్తున్న చీరలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. మంత్రి సీతక్క ఎంపిక చేసిన చీరలను అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రికి చూపించారు. రాష్ట్రంలోని 60 లక్షల మందికి పైగా స్వశక్తి కలిగిన మహిళలకు ప్రభుత్వం త్వరలోనే ఈ చీరలు పంపిణీ చేస్తుందని ప్రకటించారు. బతుకమ్మ చీరలకు బదులు స్వశక్తి సంఘాల మహిళలకు చీరలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ గౌడ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాడ్వాయి అడవుల్లోకి
# పెద్దపులి రాక

పరిశీలిస్తున్న అటవీశాఖ సిబ్బంది

ఆ పులికి హాని తలపెట్టొద్దు

గ్రామస్తులు జాగ్రత్తగా ఉండాలి

హెచ్చరికలు జారీ చేసిన అధికారులు



# అసెంబ్లీలో రగడ

అపారమైన అనుభవం ఉందని.. హామీలను నెరవేర్చడమం పెద్ద సమస్యే కాదని ఎన్నికల ముందు భట్టి విక్రమార్క చెప్పారని గుర్తుచేశారు. అయితే అధికారంలోకి వచ్చాక ఏడాది అయింది హామీలు నెరవేర్చమని అడిగితే అప్పుల పేరు చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ఏడు లక్షల కోట్లు అని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం అంతా తప్పు అని సభ ద్వారా చెబుతున్నట్లు మాజీ మంత్రి తెలిపారు.

భట్టి సవాల్.. సిద్ధమన్న హరీష్

అయితే హరీష్ రావు వ్యాఖ్యలపై మంత్రి భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను బీఆర్ఎస్ తప్పువదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. అప్పులపై చర్చ జరగాలనే శ్వేతపత్రం విడుదల చేశామన్నారు. "అప్పులపై చర్చకు మేం సిద్ధం.. బీఆర్ఎస్ సిద్ధమా?" భట్టి సవాల్ విసరగా.. అందుకు మాజీ మంత్రి హరీష్ రావు సై అన్నారు. భట్టి సవాల్‌ను స్వీకరిస్తున్నామని.. అప్పులపై చర్చకు సిద్ధమని హరీష్ రావు ప్రకటించారు.

టీడీపీలో 'జోగి' రచ్చ

ప్రివిలేజ్ మోషన్‌పై

మరోవైపు రేవంత్ ప్రభుత్వంపై తాము ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్ అనుమతించాలని సభలో హరీష్ రావు కోరారు. ఇప్పటికిప్పుడు అప్పులపై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. సమావేశాలు ముగిసేలోపైనా అప్పులపై చర్చించాలని పట్టుబడ్డారు. ప్రభుత్వం చెప్తున్న అప్పులకు, వాస్తవ అప్పులకు తేడా ఉందని హరీష్ రావు స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ ఇచ్చిన ప్రివిలేజ్ మోషన్‌పై భట్టి మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ సభ్యులా మాపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చేది. బీఏసీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. గడిచిన పదేళ్లు బీఏసీ ఎలా నిర్వహించారో మర్చిపోయారా? గతంలో పాటించిన నిబంధనలే ఇప్పుడూ పాటించాలి కదా ఎవరైనా రూల్స్ బుక్ ప్రకారమే నడవాలి" అని మంత్రి భట్టి వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక విధ్వంసం చేసిన బీఆర్ఎస్ నేతలు నీతులు మాట్లాడడం ఏంటి? అని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు ఉన్నాయని.. ఆ బిల్లులు పెండింగ్‌లో పెట్టింది బీఆర్ఎస్ అని వ్యాఖ్యలు చేశారు. 40 వేల కోట్ల రూపాయలు బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్ పెట్టిందని తెలిపారు. ప్రతి గింజా తామే కొంటామని సివిల్ సప్లయ్‌లో 18 వేల కోట్ల బకాయిలు పెట్టారన్నారు. హరీష్ రావుకు ఎప్పుడు నిజాలు మాట్లాడే అలవాటు లేదని.. హరీష్ రావు అబద్ధాలు చెబితే అలవాటులో పొరపాటు అనుకున్నామన్నారు. శాసనసభ వ్యవహారాల మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి కూడా అబద్ధాలు మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. " అప్పుల విషయంలో ప్రభుత్వం చాలా క్లారిటీగా ఉంది. చేసిన అప్పులను దాచే పరిస్థితి లేదు. నిజాలు చెప్తే ప్రివిలేజ్ మోషన్ అంటే ఊరుకోవాలా? ప్రతి ఆరు నెలలకు ఒకసారి బీఆర్ఎస్ పార్టీ నాయకులకు మైండ్ పోతుంది. ప్రజలు ఎన్నిసార్లు తిరస్కరించిన వాళ్లలో మార్పు రావడం లేదు. అప్పులు ఆస్తుల విషయంలో చర్చించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. హరీష్ రావు సవాళ్లు స్వీకరిస్తున్నాను చర్చకు నేను రెడీ" అని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

నల్లచొక్కాలతో అసెంబ్లీకి బీఆర్ఎస్...

మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఈరోజు నల్ల చొక్కాలు, చేతులకు బేడీలతో అసెంబ్లీకి వచ్చారు. లగచర్ల రైతులకు బేడీలు వేసినందుకు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వినూత్నంగా అసెంబ్లీకి వచ్చారు. రైతులకు బేడీలు వేస్తారా అంటూ గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు.

# కేటీఆర్ జైలుకు.. వెళ్లక తప్పదు..

కేటీఆర్‌కు బెయిల్ రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మొక్కుతున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శబరిమల వెళ్ళటానికి నల్ల దుస్తులు ధరించినట్లుందని మంత్రి కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. శబరికి వెళ్లి కేటీఆర్ అరెస్టు అయితే బెయిల్ రావాలని మొక్కుతారని, అంతర్జాతీయ చట్టాల ప్రకారం కేటీఆర్‌కు బెయిల్ వచ్చే ఛాన్స్ లేదని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు.

కాగా ఫార్ములా ఈ కారు రేసింగ్ కేసు లో బీఆర్ఎస్ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. మాజీమంత్రి కేటీఆర్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఏ క్షణమైనా కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా ఇప్పటికే కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్ అరెస్ట్‌పై రాజకీయవర్గాల్లో హాట్ హాట్‌గా చర్చ జరుగుతోంది. మరోవైపు ఎలాంటి విచారణకైనా సిద్ధమని కేటీఆర్ అంటున్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకే ఈ కారు రేసింగ్ నిర్వహించామని కేటీఆర్ అన్నారు.

అధికారులకు సంబంధం లేదని.. పూర్తి బాధ్యత తనదేనని కేటీఆర్ ప్రకటించారు. దమ్ముంటే ప్రభుత్వం అరెస్ట్ చేసుకోవచ్చని అన్నారు. కొన్నాళ్ళు జైలులో ఉంటే ఏమవుతుందని కేటీఆర్ ప్రశ్నించారు. జైల్లో యోగా చేసుకుని ఫిట్‌గా అయివస్తానని కేటీఆర్ గతంలో అన్నారు. జైలు నుంచి వచ్చాక పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్తానని ప్రకటించారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తునందుకే కేటీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ చేశారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. ఇంకోవైపు కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కేటీఆర్‌ను అరెస్ట్ చేస్తే.. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు సిద్ధమవుతామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీరును ప్రజల్లోకి తీసుకువెళతామని కారు పార్టీ నేతలు పేర్కొన్నారు.

కాగా ఫార్ములా ఈ-కారు రేసు వ్యవహారం పూర్తిస్థాయిలో మాజీ మంత్రి కేటీఆర్ మెడకు చుట్టుకోనుంది. ఈ అంశంలో చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని సర్కారు నిర్ణయించింది. ఈ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు ఇప్పటికే గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ వ్యవహారాన్ని ఏసీబీకి అప్పగించారు.. నేడో రేపో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయనుంది.. ఈ మేరకు క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగింది.. సోమవారం అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత మధ్యాహ్నం 4.10 గంటల నుంచి 8 గంటల వరకూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. ఈ సందర్భంగా ఫార్ములా ఈ-కారు రేసు కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులకు వివరించారు. ఇందులో జరిగిన అవినీతిపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయాన్ని మంత్రులకు తెలిపారు. అనంతరం ఈ అంశంపై మంత్రుల అభిప్రాయాన్ని సీఎం తెలుసుకున్నారు.

# తెలంగాణలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన..

**హైదరాబాద్, డిసెంబర్ 17: (అక్షరం న్యూస్)**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలంగాణలో పర్యటిస్తున్నారు. శీతాకాల విడిదిలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చారు. హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి , మంత్రి సీతక్క, సీఎస్ శాంతికుమారి ఘన స్వాగతం పలికారు. ఈ నెల 21 వరకు హైదరాబాద్‌లోనే ఉంటారు రాష్ట్రపతి. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేస్తారు. ఈ నెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, పౌరులు హాజరవుతారు. ఈ నెల20న సికింద్రాబాద్‌లోని డిఫెన్స్ మేనేజ్‌మెంట్ కాలేజీని రాష్ట్రపతి సందర్శించనున్నారు. డిఫెన్స్ మేనేజ్‌మెంట్ కళాశాలకు రాష్ట్రపతి స్కాలర్స్ అవార్డును రాష్ట్రపతి ప్రధానం చేయనున్నారు. 21న ఉదయం 10 గంటలకు చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీని రాష్ట్రపతి సందర్శిస్తారు. కోటి మహిళా కాలేజీ శతాబ్ది ఉత్సవాల వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది పాల్గొంటారు.

ఆ తర్వాత మధ్యాహ్నం బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీ వెళ్తారు. రాష్ట్రపతి రాకతో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు.

ఏపీలో పర్యటించిన రాష్ట్రపతి ముర్ము..

కాగా.. మంగళవారం ఏపీలో పర్యటించారు రాష్ట్రపతి ముర్ము. ఢిల్లీ నుంచి విజయవాడ చేరుకున్న రాష్ట్రపతి.. అనంతరం ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఏపీ గవర్నర్, సీఎం చంద్రబాబు, మంత్రులు,పలువురు అధికారులు పాల్గోన్నారు. 49 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు రాష్ట్రపతి. యువ వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు ముర్ము. జాతి సమ్మిళిత ఆరోగ్య సంరక్షణలో యువ వైద్యులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రపతికి విమానాశ్రయంలో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ఉన్నతాధికారులు వీడ్కోలు పలికారు.

# అల్లు అర్జున్ కేసులో ఊహించని ట్విస్ట్

**హైదరాబాద్, డిసెంబర్ 17: (అక్షరం న్యూస్)**

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అరెస్టైన పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్ బెయిల్ మీద విడుదలై బయటకు వచ్చారు. ఆయన్ను టాలీవుడ్ ప్రముఖులంతా వచ్చి పరామర్శించారు. రానా నుంచి విజయ్ దేవరకొండ దాకా, దిల్ రాజు నుంచి నాగవంశీ వరకు స్టార్లంతా బన్నీ ఇంటికి క్యూ కట్టారు. ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఇంటికి వెళ్లారు ఐకాన్ స్టార్. ఈ కేసులో తదుపరి ఏం జరుగుతుందోనని అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న తరుణంలో ఊహించని ట్విస్ట్ ఇచ్చారు పోలీసులు.

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో హైదరాబాద్ పోలీసులు మరో ట్విస్ట్ ఇచ్చారు. హీరో అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని సుప్రీం కోర్టుకు వెళ్లనున్నారు పోలీసులు. ఈ కేసులో క్వాష్ పిటిషన్‌పై వాదనల్లోనే బన్నీకి బెయిల్ ఇచ్చింది తెలంగాణ హైకోర్టు సింగిల్ బెంచ్. దీంతో ఆయన జైలు నుంచి విడుదలై ఇంటికి వెళ్లిపోయారు. అయితే ఆయన బెయిల్ రద్దు కోసం నేరుగా సుప్రీం కోర్టుకు వెళ్లనున్నారు హైదరాబాద్ పోలీసులు. దీంతో అల్లు అర్జున్ నెక్ట్ ఎలాంటి స్టెప్ వేస్తారనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.

సుదీప్ రియాక్షన్

సంధ్య థియేటర్ కేసులో అల్లు అర్జున్ మున్ముందు ఇంకా ఎన్ని సవాళ్లు ఎదుర్కొంటారోననే డిస్కషన్ నడుస్తోంది. అయితే ఆయన కోసం తెలుగు చిత్ర పరిశ్రమ మొత్తం కదిలిరావడం హైలైట్‌గా మారింది. తాజాగా ఈ ఘటనపై ప్రముఖ హీరో, కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ రియాక్ట్ అయ్యారు. ఎవరైనా సరే మూవీ థియేటర్‌కు ఎంజాయ్ చేయడానికే వెళ్తారని ఆయన అన్నారు. కానీ ఇలాంటి అనూహ్య ఘటన జరుగుతుందని ఎవ్వరూ ఊహించి ఉండరు అని చెప్పారు. ఇలాంటి దుర్ఘటనలు జరగాలని ఎవరూ అనుకోరని సుదీప్ వ్యాఖ్యానించారు. ఈ ఘటనపై సీనియర్ యాక్టర్ సుమన్ కూడా మాట్లాడారు. బన్నీ అరెస్ట్‌ను ఆయన ఖండించారు. ఆయనకు ఉన్న క్రేజ్ దృష్ట్యా థియేటర్ యాజమాన్యం, పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాల్సిందన్నారు.

# మన దేశ ఎగుమతుల్లో సూక్ష్మ, చిన్న పరిశ్రమల ప్రాధాన్యం ఎంత..?

**ఏ మేరకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తున్నారు..?**

**పార్లమెంట్ లో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

ఖమ్మం: భారత దేశం నుంచి జరిగే ఎగుమతుల్లో సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల రంగం ప్రాధాన్య శాతం ఏ విధంగా ఉందని, చిన్న తరహా పరిశ్రమలకు ఎలాంటి ప్రోత్సాహకాలు అందిస్తున్నారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా.. మంగళవారం ఆయన ఈ మేరకు ప్రశ్న సంధించారు. దీనికి కేంద్ర వాణిజ్యం, పరిశ్రమల శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద లిఖితపూర్వక సమాధానమిచ్చారు. సూక్ష్మ, చిన్న, మరియు మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)ల ఉత్పత్తి ఆధారంగా 2021-22లో 45.03 శాతం కాగా..2023-24 నాటికి 45.73 శాతంగా ఉన్నట్లు తెలిపారు.

ఈ రంగంలో ఉత్పత్తులు, సేవల మార్కెట్ సామర్థ్యాన్ని పెంచడం కోసం 1996లో అంతర్జాతీయ సహకార పథకం ప్రారంభించబడిందని, విదేశాల్లో వాణిజ్య ప్రదర్శనలు/కొనుగోలుదారుల సమావేశాలు వర్క్‌షాప్‌లను నిర్వహించడాన్ని సులభతరం చేసినట్లు చెప్పారు.

లిప్రత్యేకంగా రీయింబర్స్‌మెంట్..లి

ఎగుమతిదారులకు రీయింబర్స్‌మెంట్ లభిస్తుందని, దేశవ్యాప్తంగా 65 ఎగుమతి సులభతర కేంద్రాలు (%జుఖీజ%) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు రూ. 12,788 కోట్లు కేటాయించామని.. అనేక పథకాల ద్వారా ఎగుమతులను ప్రోత్సహిస్తున్నామని, వాణిజ్య, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు.

టెక్స్‌టైల్స్ రంగ%శీ%లో కొన్ని వస్తువులను ప్రోత్సహించడానికి రాష్ట్ర, కేంద్ర పన్నులను 2019 నుండి అమలు చేస్తున్నామని,

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (%ఖీూ%)పెంచేలా..ప్రోత్సహిస్తున్నామని అన్నారు.

లిప్రతి జిల్లాలో ఇలా..లి

ప్రతి జిల్లాలో ఎగుమతి సంభావ్యత ఉన్న ఉత్పత్తులను గుర్తి0చి, ఎగుమతి చేయడం, ఉపాధిని కల్పించడానికి స్థానిక ఎగుమతిదారులు, తయారీదారులకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో ట్రేడ్ కనెక్ట్ ఇప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించబడిందని, అంతర్జాతీయ వాణిజ్యంపై సమగ్ర సమాచారం అందిస్తూ.. నిరంతరం ప్రోత్సహిస్తున్నామని ఖమ్మం ఎంపీకి వివరించారు.



# ఆ నిర్మాణాలను కూల్చబోం.

మరోసారి క్లారిటీ ఇచ్చారు హైడ్రా కమిషర్ రంగనాథ్. జూలై తర్వాత నిబంధనలకు నిర్మించిన ఇళ్లపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. చెరువు చుట్టు పక్క ప్రక్కల ప్రాంతాల్లో నిర్మాణ వ్యర్థాలు డంప్ చేయకూడదు అంటూ హెచ్చరించారు. మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైదరాబాద్ కూకట్‌పల్లిలో కాముని చెరువు, మైసమ్మ చెరువులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కాముని చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఏర్పడిన తర్వాత జరిగిన ఆక్రమ నిర్మాణాలను మాత్రమే తొలగిస్తామన్నారు రంగనాథ్. 2024 జూలై నాటికే అక్కడ నివాసాలు వుంటే వాటి జోలికి హైడ్రా వెళ్లదని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ నిబంధన వాణిజ్య సముదాయాలకు వర్తించదన్నారు. ప్రభుత్వ విభాగాల అనుమతులున్న నిర్మాణాల జోలికి కూడా హైడ్రా వెళ్లదంటూ క్లారిటీ ఇచ్చారు. కాముని చెరువు, మైసమ్మ చెరువు పరిసరాల్లో నివాసితులు చెరువులు కబ్జా కాకుండా చూడాలని స్థానికులకు విజ్ఞప్తి చేసారు.

కాగా.. మూసాపేట, ఖైతలాపూర్ పరిధిలోని కాముని చేరువులో నిర్మాణ వ్యర్థాలతోపాటు మట్టిని నింపి కొంతమంది ఆక్రమిస్తున్నారని, చెరువులకు అనుసంధానంగా ఉండే కాలువలు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు రావడంతో హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి.. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కాముని చెరువులో మట్టిపోసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు.

# సంధ్య థియేటర్ ఇక గతమేనా..

**హైదరాబాద్, డిసెంబర్ 17: (అక్షరం న్యూస్)**

ఊహించని మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు.. ఆ తర్వాత మధ్యంతర బెయిల్ రావడంతో విడుదల చేశారు. బన్నీ బెయిల్ రద్దు కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించాలని హైదరాబాద్ పోలీసులు నిర్ణయించారు. ఇదే సమయంలో కేసులో ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. సంధ్యా థియేటర్ యాజమాన్యానికి చిక్కడపల్లి పోలీసులు షాక్ ఇచ్చారు. థియేటర్ లైసెన్స్ పై షోకాజ్ నోటీసులు ఇచ్చారు.

ఇక క్లోజేనా?

సంధ్య థియేటర్ నిర్వహణ లోపాలపై వివరణ ఇవ్వాలంటూ షోకాజ్ నోటీసు జారీ చేశారు పోలీసులు. ఒక మహిళ మరణానికి దారి తీసిన ఘటనపై సినిమాటోగ్రాఫ్ లైసెన్స్‌ను ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వాలని అడిగారు. 10 రోజుల్లోపు వివరణ ఇవ్వాలంటూ నోటీసుల్లో పేర్కొన్నారు. సంధ్య 70ఎంఎంతో పాటు సంధ్య 35ఎంఎం థియేటర్లు ఒకే ప్రాంగణంలో ఉన్నాయి. వీటి ఎంట్రీ, ఎగ్జిట్ కూడా ఒకే వైపు ఉన్నాయి. ఎంట్రీ, ఎగ్జిట్‌లను సూచించే సరైన సైన్ బోర్డులు లేవు. దీంతో పాటు థియేటర్ నిర్వహణలో పలు లోపాలను గమనించారు పోలీసులు. తాజా నోటీసులతో థియేటర్ క్లోజేనా అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## తాడ్వాయి అడవుల్లోకి పెద్దపులి రాక

**హైదరాబాద్, డిసెంబర్ 17 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నుంచి పెద్దపులి ములుగు జిల్లా తాడ్వాయి అడవుల్లోకి ప్రవేశించింది. తాడ్వాయిలో అడవుల్లో పులి సంచరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నర్సాపూర్ సమీపంలోని గౌరారం వాగు వద్ద పెద్దపులి అడుగులను గుర్తించారు. చౌలేడు, కేశవపురం గ్రామల వైపు ఆ పులి వెళ్లి ఉంటుందని ఫారెస్టు రేంజర్ ఆఫీసర్ సత్తయ్య తెలిపారు.

తాడ్వాయి అడవుల్లోకి నో ఎంట్రీ..

మంగపేట,తాడ్వాయి, కరకగుడేం, గుండాల అడవుల్లో పెద్దపులి మకాం వేసినట్లు అధికారులు గుర్తించారు. అటవీ ఉత్పత్తుల సేకరణ, పశువుల మేత కోసం గ్రామస్తులు అడవులకు వెల్లకుండా ఫారెస్ట్ అధికారులు నియంత్రిస్తున్నారు. పులికి ఆపద రాకుండా చూసుకోవాలని గ్రామస్తులకు సూచిస్తున్నారు. ఈ పెద్దపులి అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి, ఇటు ములుగు జిల్లాలోకి తిరుగుతున్న పరిస్థితి ఉందని తెలిపారు.

మూడేళ్ల కిందటకూడాకరకగూడెం, ఆళ్లపల్లి, రేగళ్ల అటవీ ప్రాంతాల్లో మూడేళ్ల కిందట పులి సంచరించిందని అటవీశాఖ అధికారులు అన్నారు. అప్పట్లో ఒక ఆవుని కూడా పులి చంపి తిందని, ఆ తర్వాత నుంచి పులి ఆనవాళ్లు కనిపించకుండా పోయాయని అన్నారు. మళ్ళీ తిరిగి పులి ఆనవాళ్లు కనిపిస్తున్నాయని అధికారులు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో మూడు రోజుల నుండి పులి కలకలం ప్రజలను భయాందోళనలకు గురిచేసింది. పులి ఎప్పుడొచ్చి తమను ఏ ప్రమాదానికి గురి చేస్తుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# అక్రమ కట్టడాలపై కొరఢా

**హైదరాబాద్, డిసెంబర్ 17: (అక్షరం న్యూస్)**

చెరువులను చెర పట్టి, ప్రభుత్వ భూములను కొల్లగొట్టి అక్రమ కట్టడాలను నిర్మించిన అక్రమార్కులకు హైడ్రా హడలెత్తిస్తోంది.. గత కొద్ది నెలలుగా హైదరాబాద్‌లో అక్రమ కట్టడాలపై కొరడా ఝుళిపిస్తూ.. చెరువులను కబ్జా కోరల నుంచి విడిపిస్తూ హైడ్రా ముందుకు సాగుతున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలో హైడ్రా కమిషర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు.. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతి తీసుకున్న, నిర్మించుకున్న ఇళ్లను కూల్చబోము అంటూ క్లారిటీ

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు.... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 17o అక్షరంన్యూస్)

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పనిచేయడం ఇష్టం లేకపోతే సెలవుపై వెళ్లాలని, అనవసరంగా ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం రఘునాథపాలెం మండలం మంచుకొండ పి.హెచ్.సి. ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు . మంచుకొండ పి.హెచ్.సి. కు మధ్యాహ్నం మూడు గంటలకు చేరుకున్న కలెక్టర్ 15 మంది సిబ్బందికి గాను కేవలం ముగ్గురు ఉండటాన్ని గమనించారు. డ్యూటీ టైంలో ఇద్దరు డాక్టర్లు ఆస్పత్రిలో గైర్హాజరు కావడాన్ని కలెక్టర్ తీవ్రంగా పరిగణిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రి విధులలో ఉండాల్సిన డాక్టర్లు ఎక్కడ ఉన్నారంటూ కలెక్టర్ అక్కడ సిబ్బందిని ప్రశ్నించారు. వైద్యులతో చరవాణిలో మాట్లాడిన కలెక్టర్ పని చేయడం ఇష్టం లేకపోతే సెలవుపై వెళ్లాలని, అనవసరంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని, ప్రభుత్వ ఆసుపత్రిని నమ్మి వచ్చే పేదల పరిస్థితి గురించి ఆలోచించక పోవడం విధుల పట్ల స్పష్టమైన నిర్లక్ష్య వైఖరి అని కలెక్టర్ అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీ.ఎం.హెచ్.ఓ. ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పీహెచ్సీలలో డ్యూటీ పీరియడ్ లో వైద్యుల హాజరును డీఎంహెచ్ఓ నిరంతరం పర్యవేక్షించాలని, డ్యూటీ పీరియడ్ లో వైద్యులు తప్పని సరిగా ఆసుపత్రులలో అందుబాటులో ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సేవలు, వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్, ల్యాబ్ పరీక్ష నమూనాల రిజిస్టర్లను, మందుల నిల్వలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వార్డులలో రోగుల వివరాలను అడిగారు. ఆసుపత్రిలో ప్రసూతి మహిళా సేవలను, వైద్య సేవలను మెరుగుపరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు, ఎంత మంది ప్రసూతి మహిళలకు ఆరోగ్య బలమైన మందులు అందిస్తున్నారు, ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను పెంచుటకు గర్భిణులను ప్రోత్సహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆసుపత్రిలో పేషెంట్లకు నాణ్యమైన వైద్య సేవలు అందించి వచ్చిన రోగులకు సాంత్వన కలిగించేలా వ్యవహరించాలని, మంచి మాటలతో వైద్య సేవలు అందించి వారికి నమ్మకం కల్పించాలని వివరించారు. ఆసుపత్రి లోని పేషెంట్ లతో ఆరోగ్య వివరాలు, హాస్పిటల్ సిబ్బంది వ్యవహరించే తీరును అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్థానికంగా వచ్చే వ్యాధ్యుల పట్ల అవగాహన ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 17 / అక్షరం న్యూస్

రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలను అణిచివేతలు మరియు లగచర్ల రైతన్నలను కాపాడాలని భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి జహీరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు వినతి.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మాజి మంత్రివర్యులు సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు మరియు ఎమ్మెల్యే మాణిక్ రావు ఆదేశాల మేరకు రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అరాచకాలను అణిచివేతలు మరియు లగచర్ల రైతన్నలను కాపాడాలని

భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి దళిత, గిరిజన నాయకుల తో కలిసి వినతి పత్రాన్ని అందజేసిన బిఆర్ఎస్ నాయకులు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ,ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తుంది.

అన్నిటికంటే ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణచివేతకు గురవుతున్నారు.పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్నా భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర జరుగుతుందని తెలిపారు.

స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలిపారు .

న్యాల్కల్ మండలంలోని 2003 ఎకరాలలో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఆ మండలంలోని డప్పూరు,మల్గి, వడ్డీ గ్రామాల ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది రైతులకు వ్యవసాయం తప్ప మరో జీవనోపాధి తెలవదు

ఉన్న ఊరును తమ తల్లి లాంటి భూమిని వదులుకోలేక తాము పోలేమని గ్రామస్తులు వాపోతున్నారు ఫార్మా కంపెనీని ఏర్పాటు చేయడం వల్ల అక్కడ వాతావరణ భూగర్భ జలాలు కాలుష్యం ఏర్పడతాయి భవిష్యత్తులో సాగునీటికి తాగునీటికి కష్టాలు ఏర్పడతాయని ఈ ఫార్మాసిటీ కంపెనీని ఏర్పాటు చేయడం వల్ల రైతులకు కోలుకోలేని దెబ్బ పడుతుంది కాబట్టి ఈ ఫార్మాసిటీని నిలిపి వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు....

ఓసారి ఫార్మా విలేజ్ అని మరో ఇండస్ట్రియల్ కారిడార్ అని మాయమాటలు చెబుతూ ఏదో లాగా రైతన్నల భూములను లాక్కొనే ప్రయత్నం చేస్తున్నారని తెలియజేశారు.లిలి లితమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి 10 నెలలుగా విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా నిరంకుశంగా పాసవికంగా పేద రైతన్నల పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి దృష్టికి తెలియజేస్తున్నామన్నారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారి పైన థర్డ్ డిగ్రీని ప్రయోగించి జైల్లో నిర్బంధించి గుండె పోటు వచ్చిన రైతు చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అమానవీయ అణచివేత విధానాలకు నిరసనగా...రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ,మంత్రులకు జ్ఞానోదయం కలిగించాలని రాజ్యాంగా నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు బండి మోహన్ ,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్ ,

మాజి కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, జహీరాబాద్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి,జహీరాబాద్ మండల పార్టీ బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్,

సీనియర్ నాయకులు ప్రభు పటేల్,చిన్న రెడ్డి,ప్రవీణ్ పాటిల్,పర్వేజ్ ,జహీరాబాద్ మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ హీరు రాథోడ్ , మొగుడంపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ గిరిజన నాయకులు

సంజు పవార్,రాథోడ్ భీమ్ రావు నాయక్ ,గులాబ్ సింఘ్ ,చందు ఝాదవ్,కిషన్,పుండ్లిక్ పవార్, దర్మ నాయక్ ,బిక్కు రాథోడ్, చందర్,

సీనియర్ నాయకులు మరియు దళిత, గిరిజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# కేతకి పీఠం ఎవరికో

**ధర్మకర్త మండలి కోసం నోటిఫికేషన్ రిలీజ్...**

**చైర్మన్ రేస్లో భారీ సంఖ్యలో ఆశావాహులు..**

**చైర్మన్ పదవి కోసం పైరవీలు మొదలుపెట్టిన నాయకులు...**

**గర్భగుడిలో వెలసిన పార్వతీ పరమేశ్వరులు....**





సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 17 /అక్షరం న్యూస్

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ న పాలకమండలి పదవుల నూత కోసం అధి కార కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు పైరవులు మొదలుపెట్టారు. గత ఏడాది అక్టోబర్ లో పాలకవర్గ పదవీ కాలం ముగియగా ఇప్పటివరకు కొత్త పాలకవర్గం ఏర్పాటు కాలేదు. దీంతో కేతకి ఆలయంలో సౌకర్యాలు కరువై భక్తు లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు 13 నెలలపాటు ఇంచార్జీ ఈవో తోనే కేతకి ఆలయ పర్యవేక్షణ కొనసా గుతూ వచ్చింది. కేతకి ఆలయానికి మన రాష్ట్రంతో పాటు, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాల నుంచి

అధిక సంఖ్యలో వస్తుంటారు. మహాశివ రాత్రి, దసరా ఉత్సవాలు, వేసవి సెలవు లలో, వివాహ శు భకార్యాలలో, శ్రావణ మాసం, కార్తీక మాసం, సోమవారం, అమావాస్యతో పాటు, ఇతరత్రా సెలవు లలో కేతకి ఆలయం భక్తులతో కిటకిటలా డుతూ ఉంటుంది. యేటా రూ. 4 కోట్ల వరకు ఆదాయం వచ్చే ఆలయానికి కొత్త పాలక మండలి నియమించకపోవడ 0తో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకు పోతున్నాయి. కేతకి ఆలయానికి చెప్పు కోదగ్గ ఆదాయం వస్తున్నా ఇంతవరకు ఆలయ చైర్మన్లుగా పనిచేసిన పాలకమ భక్తులు ఒడలి సభ్యులు అరకొరగానే అభివృద్ధి

చేశారని ఆరోపణలు ఉన్నాయి. కేతకి ఆల య అభివృద్ధికి పాటుపడే వారికే ఆలయ చైర్మన్ పదవిని కట్టబెట్టాలని భక్తులు విజ్ఞ ప్తి చేస్తున్నారు. కేతకి ఆలయంలో సిబ్బంది కొరతతో పాటు రెగ్యులర్ ఈవో లేకపోవడం సమస్యగా మారింది. జూని యర్ సీనియర్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీ గా ఉన్నాయి. ఇంతకాలం ఇంచార్జీ ఈవో తోనే నెట్టుకు వస్తున్నారు. కనీసం ఇప్పు డైనా ఏర్పడే కొత్త ఆలయ పాలకవర్గం చైర్మన్, ఆలయ ధర్మకర్తలు, ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టి రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకురావాలని కేతకి ఆలయ భక్తులు కోరుతున్నారు

గతంలో కేతకి ఆలయం

చైర్మన్లుగా వ్యవహరించిన వారు

1969 నుంచి ఏడుపర్యాలు ఎంపీగా నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసిన బాగారెడ్డి 1969–1971 వరకు కేతకి సంగమేశ్వ రస్వామి ఆలయ చైర్మన్ గా పనిచేశారు. ఆ తర్వాత ఝరాసంఘం మండల మాజీ ఎంపీపీ, ఝరాసంఘం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంతరావు పాటిల్ తండ్రి సంగప్ప పాటిల్ 1971– 1975 వరకు నాలుగు పద్యాలు ఆలయ

చైర్మన్ గా విధులు నిర్వహించారు. ఆ తర్వాత మల్లికార్జున్పాటిల్ రెండు పర్యాలు, బోరేగావ్ గ్రామానికి చెందిన హనుమన్న పాటిల్ రెండు పర్యాలు, ఝరాసంఘంకు చెందిన బస్వరాజ్ పాటిల్, కుపానగర్కు చెందిన మణయ్య షెట్కార్, కక్కెర వాడకు చెందిన నరసింహారెడ్డి, గుంతమరుపల్లి గ్రామానికి చెందిన నర్సింహగౌడ్, జహీరాబాద్కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నీల వెంకటేశం చైర్మన్లుగా వ్యవహరించారు..

చైర్మన్ పదవి కోసం పెరుగుతున్న ఆశావాహులు

కేతకి సంగమేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్, ధర్మకర్త పద వుల కోసం ఆశావహుల సంఖ్య ఎక్కు వగానే ఉంది. దీంతో స్థానిక కాంగ్రెస్ నేతలు ఎవరి ప్రయత్నాలు వారు కుంటున్నారు. కేతకి ఆలయ చైర్మన్ పదవి కోసం ఎక్కువమంది ప్రయ త్నిస్తున్నప్పటికీ మంత్రి దామోదర రాజనర్సింహ్మ, జహీరాబాద్ పార్లమె %శీ%ట్ సభ్యులు సురేష్ షెట్కర్ ఆశీస్సులు ఉన్న వారికే పదవులు దక్కనున్నాయి. కేతకి ఆలయ మాజీ చైర్మన్ దేవరంపల్లి గ్రామానికి చెందిన మల్లన్న పాటిల్ తనయుడు అశ్విన్ పాటిల్ కాంగ్రెస్ సీనియర్ నేత ఉజ్వల్ రెడ్డి ద్వారా మంత్రి దామోదర రాజనర్సింహ్మ వద్ద ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. అశ్విన్ పాటిలకు కాంగ్రెస్ సీనియర్ నేతల ఆశీర్వాదం ముమ్మరంగా ఉన్నట్లు సమాచారం. ఈదుల్పల్లి గ్రామానికి

చెందిన శేఖర్ పాటిల్ మంత్రి ద్వారా ము మ్మరంగా ప్రయత్నిస చేసున్నట్లు ప్రచారం జరుగుతుంది. శేఖర్ పాటిల్ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలోనూ చురుకైన పాత్రను పోషించి జహీరాబాద్ ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గురించి పగలు రాత్రి అనకుండా కష్టపడి పని చేశా డనే అభిప్రాయం ప్రజల్లో బాగా ఉంది. కచ్చితంగా తనకే చైర్మన్ పదవి కాంగ్రెస్ అధిష్టానం ఇస్తారనే నమ్మకంతో ఆయన ఉన్నట్లు సమాచారం. ఝరాసంఘం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత మల్లయ్య స్వామి కేతకి ఆలయ చైర్మ న్ పదవి కోసం ముమ్మరంగా ప్రయత్ని స్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. కాం గ్రెస్ పార్టీకి విధేయులుగా పార్టీ కార్యక్ర

మాల్లో చురుకుగా ఉండే కాంగ్రెస్ పార్టీకి కష్ట కాల %శీ%లో ఎనలేని సేవ లు అందిం చిన మల్లయ్య స్వామికి కేతకి ఆలయ చైర్మ న పదవి దక్కే అవకాశాలు మెండుగా కనబడుతున్నాయి. కమల్పల్లి మాజీ సర్పంచ్ సంగ్రాం పాటిల్, కృష్ణా పూర్ మాజీ సర్పంచ్ బసవరాజ్ పాటిల్, ఎల్గోయి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు వీర్ శెట్టి, జహీరాబాద్ ఎంపీ ద్వారా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. కేతకి సంగమేశ్వరస్వామి ఆలయ చైర్మన్ పదవి కోసం ఎవరికివారు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

## పెన్షనర్లకు అండగా ఉంటాం- ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 17 / అక్షరం న్యూస్ :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పెన్షనర్ల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తున్నామని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. మంగళవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కిస్మత్‌పూర్ లో రూ.90 లక్షలతో నిర్మించిన పెన్షనర్ల భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. పెన్షనర్ డేను పురస్కరించుకొని ఆయన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతుందన్నారు. భవనం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, వారి సమస్యలు పరిష్కారించుకుంటూ ఇతరులకు సహాయం చేయాలని సూచించారు. సమాజ హితానికి పదవీ విరమణ సేవలు ఉపయోగించాలని సూచించారు. అనంతరం సంఘ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ లతాప్రేమ గౌడ్, కమిషనర్ శరత్ చంద్ర, స్వామి గౌడ్, కార్పొరేటర్లు మహేందర్ గౌడ్, నిఖిల సంగారెడ్డి, సాగర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## రైతుల పట్ల కాంగ్రెస్ తీరు అభ్యంతరకరం

### - రావుల కోళ్ల నాగరాజ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 17 / అక్షరం న్యూస్ :

రైతుల పట్ల కాంగ్రెస్ తీరు అభ్యంతరకరమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్ అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సద్బుద్ధి ప్రసాదించాలని అంబేద్కర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొడంగల్ లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టి వారిని వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. ఈ మేరకు బీఆర్ ఎస్ పార్టీ తరపున ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసిస్తున్నామన్నారు. రైతులను వెంటనే విడుదల చేయాలని, రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ 16 వ డివిజన్ ఇంచార్జ్ వి.రాములు యాదవ్, చంద్రరావు, వెంకటేష్, పెంటయ్య యాదవ్, పెంటయ్య, ఇస్మాయిల్, కీర్తి కాంత్, మహేష్, మల్లేశ్వరి, వినోద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు వీడ్కోలు పలికిన బీఆర్ ఎస్ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 17 / అక్షరం న్యూస్ :

అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని భారత రాష్ట్ర సమితి నాయకులు కుంబగళ్ళ ధనరాజ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని 11 మంది అయ్యప్ప మాల ధరించి మండల దీక్ష పూర్తి చేసుకొని రాయదుర్గం దర్గాలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో గురుస్వామి మక్తల శ్రీనివాస గౌడ్ ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమలై యాత్రకు బయలు దేరారు. ఉసేన్, శివ, తిరుపతి, సాయి, రవి, చెన్నయ్య, బేబీ వాణిశ్రీలకు సంగం శ్రీకాంత్ ఆధ్వర్యంలో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అందె లక్ష్మణ్ రావు, భాను చందర్, షేక్ ఆరిఫ్, సుమ, మోనీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలే కాంగ్రెస్ కు బుద్ధి చెబుతారు

### మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 17 / అక్షరం న్యూస్ :

లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు బేడీలు వేసి వారిని అవమానించడం బాధకరమని వ్యాఖ్యానించారు. రైతులను రేవంత్ సర్కార్ ఇబ్బందులకు గురి చేయడాన్ని నిరసిస్తూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుగ్యారంటీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులకు ఇప్పుడు రిబ్బన్ కటింగులు చేస్తున్నారని మండిపడ్డారు. కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, ప్రతి 18 ఏండ్లు నిండిన యువతులకు రూ.2500 ఇవ్వడం లేదన్నారు. రైతుబంధు రూ.15 వేలు, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ లను ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఎద్దేవా చేశారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులకు రిబ్బన్ కటింగ్ చేస్తూ సంవత్సరం సంబరాలు చేశారని, అంతకన్నా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని మండిపడ్డారు. రైతులకు సంకెళ్లు వేయడం సిగ్గు చేటన్నారు. రాబోయే రోజులలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు రమేష్ ముదిరాజ్, యూత్ అధ్యక్షుడు రాఘవేందర్ యాదవ్, రాము యాదవ్, మైసిరెడ్డి, ముదిరాజ్, లక్ష్మీ రాజ్, సరిత, మహేష్ నేత, కార్తీక్ ముదిరాజ్, సోమ సందీప్ గుప్తా, వెంకటేష్, భాస్కర్, మల్లేష్, చంద్రశేఖర్, మహేందర్ ముదిరాజ్, రిషి, మల్లేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పద్మశాలి రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం





రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ డిసెంబర్ 17 / అక్షరం న్యూస్ :

రాష్ట్రంలో పద్మశాలీల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం పని చేస్తుందని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం అధ్యక్షులు వల్లకటి రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరోత్సవాన్ని సికింద్రాబాద్ హరి హర కళా భవనంలో నిర్వహించారు. ఈ కార్యవర్గం అధ్యక్షులు వల్లకటి రాజ్ కుమార్, కార్యనిర్వాహక అధ్యక్షులు మచ్చ సుధాకర్ రావు, ఉపాధ్యక్షులు మైలార్ దేవ్ పల్లికి చెందిన ఏర్వ సత్యనారాయణ, కార్యదర్శులు కాశిగారి యాదగిరి, మునగపాటి వెంకటేశ్వర్లు, కార్యనిర్వాహక కార్యదర్శి దొంత రాజు లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలు ఆర్థికంగా, సమాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. వారిని అన్ని రంగాల్లో పురోగమించేందుకు ఈ నూతన కమిటీ చొరవతో పని చేయనున్నట్లు వివరించారు. నూతన కమిటీ ఎన్నికకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కీలకంగా వ్యవహరించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీలు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లించాకే భూముల్లో నిర్మాణ పనులు ప్రారంభించాలి.

పెద్దపల్లి జిల్లా/ ముత్తారం ,17/( అక్షరం న్యూస్):

నేషనల్ హైవే నిర్మాణం కింద భూములు కోల్పోతున్న రైతులు నష్టపరిహారం చెల్లించాకే భూముల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని రైతులు ఆక్షేపించారు. మంగళవారం తహసిల్దారు సుమన్ తన సిబ్బందితో జెసిబిలతో నేషనల్ హైవే నిర్మాణానికై సేకరించిన భూముల్లో హద్దులను ఏర్పాటు చేయడానికి రాగా అధికారులను అడ్డుకొని నష్టపరిహారం చెల్లించాకే హద్దులు ఏర్పాటు చేయాలని రోడ్డు వెయ్యాలని ఇప్పటివరకు రైతులకు నష్టపరిహారం రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మండలంలోని లక్కారం, కాజిపల్లి, సర్వారం, మైదబండ పోతారం, కేశనపల్లి, ముత్తారం రైతులు వాహనాలను అడ్డుకొని ఆగ్రహ వ్యక్తం చేశారు.



# దళితులకు పండ్ల చెట్ల పెంపకం కోసం ఇచ్చిన భూములకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలి

- దళితులకు పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చేవరకు పోరాటం
- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
- కలెక్టరేట్ ఏవో కు కెవిపిఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చిన దళితులు..

**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 17 / అక్షరం న్యూస్**

జహీరాబాద్ మరియాంపూర్ దళితులకు పండ్ల చెట్ల పెంపకం కోసం ప్రభుత్వం ఇచ్చిన భూములకు వెంటనే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. మంగళవారం నాల్కల్ మండలం మరియంపూర్ గ్రామ దళితులు కెవిపిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో పరమేశ్వర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ 2023 లో మరియాంపూర్ గ్రామ 50 మంది దళిత కుటుంబాలకు సర్వే నంబర్ 51 లో 50 ఎకరాల ప్రభుత్వ భూమిని పండ్ల చెట్ల పెంపకం కోసం ప్రభుత్వం ఇచ్చింది. పండ్ల చెట్లను పెంచి వచ్చిన పండ్లు అమ్ముకొని స్వశక్తితో బతకాలని డిడిఎస్ స్వచ్ఛంద సంస్థ దళిత మహిళలను చైతన్యపరిచి వారి అభివృద్ధి కావాలని ఆశించి ఈ కార్యక్రమాన్ని చేపట్టినారు. కానీ భూమి మీద దళితులకు ఎటువంటి హక్కు కల్పించలేదు అధికారులు కనీసం పహానిలో సైతం పేర్లు నమోదు చేయలేదని చెప్పారు కొంతమంది పెత్తందారులు చెట్లను నరికేసి దళితుల ఉపాధిని దెబ్బతీస్తున్నారు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని అన్నారు నిరుపేద దళితులైన వీరికి వెంటనే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు గతంలో కొన్ని గ్రామాలలో ఇదే పథకాన్ని అమలు చేసి పట్టా పాస్ పుస్తకాలు ఇచ్చారు కానీ మరియాంపూర్ దళితులకు పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వలేదు మరియాంపూర్ దళితులకు న్యాయం జరిగే వరకు అండగా కెవిపిఎస్ ఉంటుందని అన్నారు. గ్రామ దళిత రైతులు చంద్రమ్మ సత్తెమ్మ భీమన్న తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ ఆఫీస్ ఎదుట బాధితుల బైటాయింపు..!



**పెద్దపెల్లి జిల్లా/ ముత్తారం ,డిసెంబర్ 17 / ( అక్షరం న్యూస్):**

ముత్తారం మండలంలోని ఖమ్మం పెల్లి గ్రామానికి చెందిన కొండ్ల చంద్రకళకు తమ అత్తమామలు, అమ్మమ్మ తాతయ్య నుండి సంక్రమించిన ఖమ్మం పెల్లి రెవెన్యూ గ్రామ శివారులోని చెరువు కింద గల సర్వే నెం:427/3/3,428/2/3 లోని 20 గుంటల వ్యవసాయ భూమిని 10 సంవత్సరాలుగా సాగు చేసుకుంటుండగా తన భర్త మేనమామ అయినా కొండ్ల రవీందర్ మద్యానికి మరియు స్త్రీలకు బానిసై మంథని కి చెందిన పుల్లె శారద అనే మహిళను తనకు విడాకులు ఇవ్వకుండా రెండో వివాహం చేసుకొని వృత్తిరీత్యా ఆర్ఎంపీ డాక్టర్ అయిన తన భర్త ఈ భూమి కోసం కుట్రతో తన కుమారుడైన సాయి కృష్ణకు ఇంజక్షన్ వేసి చావుకు కారణమైనాడని తెలుపుతూ ఈ వ్యవసాయ భూమిని తేదీ :02-09-2024 రోజున ఖమ్మం పెల్లి గ్రామానికి చెందిన మాయ ఓదెలు అనే వ్యక్తికి ముత్తారం తాహసీల్దార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసినాడని తెలుపుతూ ఇట్టి భూమిని వేరే వాళ్లకు బదిలాయింపు చేయొద్దని పలుమార్లు ఫిర్యాదు చేసిన లీగల్ నోటీసులు పంపినా కూడా పట్టించుకోకుండా రిజిస్ట్రేషన్ చేసిన ముత్తారం తహసీల్దార్ పై శాఖపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ అట్టి రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని సెప్టెంబర్ 09 2024 రోజున పెద్దపల్లి జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై తహసిల్దార్ సుమన్ ను వివరణ కోరగా కొండ్ల రవీందర్ పేరున ఉన్న 20 గుంటల భూమిని అమ్ముకోగా చట్ట ప్రకారం బదిలీ చేయడమైనదని తెలుపుతూ ఈ భూమిపై ఏమైనా తగాదాలు ఉన్నట్లయితే కోర్టును సంప్రదించవలసిందిగా తహసిల్దార్ సుమన్ తెలిపారు.

## సంగారెడ్డి లో ప్రపంచ దివ్యంగుల దినోత్సవం



**సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 17 / అక్షరం న్యూస్**

జహీరాబాద్ సంగారెడ్డి పట్టణం లోని కలెక్టరేట్ సమావేశం మందిరం లో ప్రపంచ దివ్యంగుల దినోత్సవంలో జరిగిన కార్యక్రమం కు జహీరాబాద్ నియోజకవర్గం నుండి వివిధ మండలలా నుండి ప్రపంచ దివ్యంగుల దినోత్సవం కు జహీరాబాద్ నుండి తరలి వెళ్లారు ఈ కార్యక్రమం లో తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులు రాయికోటి నర్సింలు ఉపాధ్యక్షురాలు మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసీమ జహీరాబాద్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి శివ లీలా,తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో తనిఖీకి వస్తారని ఫైర్ ఇంజన్ శుభ్రం



**సంగారెడ్డి / జహీరాబాద్ / కోహిర్ / డిసెంబర్ 17 / అక్షరం న్యూస్**

కోహిర్ మండలం పరిధిలోని దిగ్వాల్ గ్రామంలో ఉన్నాటువంటి పిరమిల్ రసాయనఫార్మా పరిశ్రమలో యాజమాన్యం ఫైరింజన్ సహాయంతో శుభ్రం చేసే పనులు చేపట్టింది. పరిశ్రమ కాలుష్యం కారణంగా గ్రామంలో పలువురు అస్వస్థతకు, అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయంలో ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదని గ్రామస్థులు తెలిపారు. అధికారులు తనిఖీకి రానుండడంతో యాజమాన్యం ఫైర్ ఇంజన్ సహాయంతో శుభ్రం చేసే పనులు చేపట్టారు.

## హద్నూర్ పీఎస్ ను తనిఖీ చేసిన డీఎస్పీ

**సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / డిసెంబర్ 17 / అక్షరం న్యూస్**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల్ హద్నూర్ పీఎస్ ను జహిరాబాద్ డీఎస్పీ రాంమోహన్ రెడ్డి మంగళవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించి, రికార్డులు, నూతన పోలీస్ సిబ్బంది విధినిర్వహణ అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీసులు విధి నిర్వహణలో ముందుండాలన్నారు.



## 13 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



**సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / డిసెంబర్ 17 / అక్షరం న్యూస్**

జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల పరిధిలోని హుమ్నాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వ చేసుకున్నాడన్న సమాచారం తెలుసున్న పోలీసులు, రెవెన్యూ అధికారులు గ్రామానికి చేరుకొని దాడులు నిర్వహించి నిల్వచేసిన 13క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ అడిషనల్ ఎస్పీ ద్రోణాచారి తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా నాల్కల్ మండలం హుమ్నాపూర్ కు చెందిన మహమ్మద్ ఉస్మాన్ అనే వ్యక్తి వివిధ గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని అక్రమంగా సేకరించి గ్రామంలోని ఆయన ఇంట్లో నిల్వ చేసుకునేవాడు. అయితే ఈ వ్యాపారం గుట్టు చప్పుడు కాకుండా ప్రజల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసితన కిరణా దుకాణంలో నిల్వ చేసుకొని ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. పక్కా సమాచారంతో దాడి చేసి 13క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాని స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హద్నూర్ ఎస్సై చల్ల రాజశేఖర్ తెలిపారు. కాగా పట్టుబడిన రేషన్ బియ్యాన్ని కోహీర్ గోదాం కు తరలించారు. ఈ తనిఖీలో విజిలెన్స్ తహసిల్దార్ ప్రభాకర్, ఎస్ఐలు పండరి, వెంకటేశ్వర్లు, సాంబ శివరావు, ఆర్ఐ శ్యాం రావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా పెన్షనర్స్ డే. సన్మాన కార్యక్రమం

### ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షులు బందు వెంకటేశ్వర్లురావు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 17/ అక్షరం న్యూస్ :**

ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యాలయంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈనాడు విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ పొందటానికి కారకుడు అయినా డీఎస్ నకారా అని డిఎస్ నకారా పెన్షన్ దారుల కోసం చేసిన న్యాయపోరాటం ఆయనకు విశేష మైన గుర్తింపు లభించుటకు కారణం అయ్యిందిఅని వారి పోరాట ఫలితమే ఈనాడు పెన్షనర్లు పెన్షన్ పొందుట జరుగుతుందని అన్నారు.ఈరోజు నకారా కి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడు పెన్షనర్లకు సాధించి పెట్టిన రాజ్యాంగబద్ధమైన పెన్షన్ హక్కులను కాపాడుకోవటమే మనం ఆయనకు ఇచ్చేటువంటి ఘన నివాళి అని అన్నారు. అనంతరం శ్రీ గంజి బాబు మరియు శ్రీమతి గండేపల్లి సీతారత్నంను పూలదండలతో శా లువలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ రాజబాబు. బద్రీనాథ్. గంజి బాబు తదితరులు కూడా ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో బంధు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి .సహాయ కోశాధికారి .నాళం సత్యనారాయణ. సుబ్బయ్య చౌదరి. ఎస్ రాజబాబు. టి శివ ప్రసాద్. వి రంగయ్య. విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. రాంబ్రహ్మాచారి. కృష్ణ. బి రాజు. అక్కయ్య. పంపన సత్యనారాయణ. చంద్రావతి. శిరీష. బంధు నరసింహారావు. దుర్గాప్రసాద్. పురుషోత్తం. రాంబాబు మరియు అధిక సంఖ్యలో పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

## 25న ఉపరాష్ట్రపతి రాక

### మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి కేవీకే లో ఏర్పాట్లు..
### క్షేత్రస్థాయిలో పరిశీలించిన పర్సనల్ సెక్రటరీ శ్రీదేవ్ భరద్వాజ్

**మెదక్ బ్యూరో /నర్సాపూర్, డిశంబర్ 17(అక్షరం న్యూస్ ):**

మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలోని తునికి శివారులో గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఏకలవ్య కృషి విజ్ఞాన కేంద్రానికి ఈనెల 25న ఉపరాష్ట్రపతి జగదీప్ దన్కాడ్ రానుండడంతో మంగళవారం పర్సనల్ సెక్రటరీ,టూ అండరబుల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీదేవ్ భరద్వాజ్, సీనియర్ పిఎస్ విజ్ఞాన కేంద్రానికి విచ్చేసి నిర్వాహకులతో ముందస్తు ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ విధానం ద్వారా సాగు చేస్తున్న పంటల వివరాలు రైతులతో రాష్ట్రపతి ముఖాముఖి కార్యక్రమాలను ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హెలిప్యాడ్, మీటింగ్ డాష్ ప్లాన్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉపరాష్ట్రపతి హెలికాప్టర్ ల్యాండింగ్ అనంతరం మొదటగా ఎగ్జిబిషన్ పరిశీలించి సమావేశంలో పాల్గొనున్నారు ఈ సమావేశంలో ఉపరాష్ట్రపతి రైతులతో సుమారు ఒక గంట ముఖాముఖి మాట్లాడనున్నట్టు మీడియాతో తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ మహేందర్, అదనపు కలెక్టర్ నాగేష్, ఎస్ బి సి ఐ సందీప్ రెడ్డి, తూప్రాన్ సీఐ రంగా కృష్ణ, కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి, ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తాసిల్దార్ ఆంజనేయులు, కృషి విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు,కెవికె చైర్మన్ డాక్టర్ పి వి రావ్, సీనియర్ సైంటిస్ట్ కెవికె హెడ్ డాక్టర్ సంబాజీ దత్తాత్రేయ నల్కర్, సెక్రటరీ శ్రీరామచంద్రమూర్తి, తోపాటు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తదితరులు ఉన్నారు..



## లగచర్ల గిరిజన రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి...

**ఫార్మాసిటీ కోసం కేసీఆర్ గారు 14000 వేల ఎకరాల సేకరించారు**
**జైల్లో ఉన్న లగచర్ల బాధితులను తక్షణమే విడుదల చేయాలి.**
**భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కు బిఆర్ఎస్ వినతి పత్రం..**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 17/ అక్షరం న్యూస్ :**

భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా లగచర్ల భూసేకరణ బాధితులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల రైతాంగానికి న్యాయం చేయాలని రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం సమర్పించారు..ఈ సందర్భంగా బీఆర్ఎస్ భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఫార్మాసిటీ కోసం హైదరాబాద్ శివారు ప్రాంతంలో కేసీఆర్ ప్రభుత్వంలో 14000 ఎకరాలు సేకరించి పెడితే ఇప్పుడు అది కుదరదని గిరిజన రైతాంగం సాగు చేసుకుంటున్నా భూములపై కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సొంత ఫార్మసిటీ కోసం రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కుని ప్రయత్నాన్ని వ్యతిరేకించి భూములు కాపాడుకున్న రైతాంగానికి బిఆర్ఎస్ అండగా ఉందని తెలియజేశారు వారిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సంగారెడ్డి జిల్లా జైల్లో ఉన్న రైతులను తక్షణమే విడుదల చేయాలని గిరిజన పేద రైతాంగం పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు మండల పార్టీ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, కోలా మండల నాయకులు అయినాల రామకృష్ణ ,గుంజ ఏడుకొండలు, బత్తుల నరసింహులు, సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు, గుంజ బాబు ,రాఘవ ,సోము దాసు , రాసాల శివ, డానియల్ ప్రదీప్, బద్ది బాబి ,సలోమి , ప్రియాంక రాణి ,తదితరులు ఉన్నారు

## అల్లు అర్జున్ ఏం కోల్పోయాడని పరామర్శలు

**ఆసుపత్రిలో కోమాలో ఉన్న బాలున్ని పట్టించుకున్న నాథుడు లేదు**
**తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి**
**వారి పిల్లల సంరక్షణ పూర్తి బాధ్యత అల్లు అర్జున్ తీసుకోవాలి**
**సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**






**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:**

అల్లు అర్జున్ ఏమి కోల్పోయాడని తెలుగు సినీ ఇండస్ట్రీ మొత్తం అల్లు అర్జున్ ఇంటిని చుట్టుముట్టి పరామర్శల వెల్లువ కురిపిస్తున్నారని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ మండిపడ్డారు. పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్స్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు ఆసుపత్రిలో ప్రాణపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జైలుకు వెళ్లి తిరిగి వచ్చిన అల్లు అర్జున్ ఏదో కోల్పోయినట్లు సినీ ఇండస్ట్రీ మొత్తం అల్లు అర్జున్ ఇంటిని చుట్టుమట్టి పరామర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఆసుపత్రిలో బాలుడు కోమాలో ఉండి చావు బతుకుల మధ్య ఉంటే ఏ ఒక్కరు పరామర్శించిన పాపాన పోలేదని ఆరోపించారు. బాలుడు కోమా నుంచి బయటికి తన తల్లి చనిపోయిన విషయం తెలిస్తే ఆ బాలుడి పరిస్థితి ఏంటని అన్నారు. సినిమా ప్రమోషన్ కోసం ఒక ప్రాణం ఎందుకు బలైపోవాలని, దీనికి ఎవరు కారణం అని ప్రశ్నించారు. ఆసుపత్రి యాజమాన్యం బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. మృతురాలి కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, వారి పిల్లల సంరక్షణ పూర్తి బాధ్యత అల్లు అర్జున్ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య కమీషన్ ముందు అభిప్రాయం తెలియచేయండి

**-ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి**



**చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 17 (అక్షరం న్యూస్ )**

ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమీషన్ జస్టిస్ షేమిమ్ అఖ్తర్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా లోని వివిధ కులాల నుండి వినతులు స్వీకరించడానికి బుధవారం డిసెంబర్ 18 వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో బహిరంగ విచారణ నిర్వహిస్తారు. కావున అన్ని కుల సంఘాల నాయకులు, దళిత నాయకులు పాల్గొని మీ అబిప్రాయం తెలపాలని ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి పిలుపును ఇచ్చారు

## దాతృత్వం చాటుకున్న వ్యాల హరీష్ రెడ్డి

### బాధితురాలికి అండగా వీహెచ్ఆర్ ఫౌండేషన్

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీ సిక్కువాడలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన గొర్ల విజయ ఇల్లు ఇటీవల కాలిపోయింది. ఈ మేరకు మంగళవారం సాయంత్రం బాధితురాలికి స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఎన్వి రమణ రెడ్డి విజ్ఞప్తి మేరకు వ్యాల హరీష్ రెడ్డి విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యుల సహకారంతో పదివేల రూపాయల విలువగల బియ్యము నిత్యవసర సరుకులు,ఇంటి సామాగ్రి నీ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ ఎన్వి రమణరెడ్డి, కవితా రెడ్డి, సౌజన్య, వసంత, విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు రాము తదితరులు పాల్గొన్నారు.



# వలస ఆదివాసీలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

**- 35 కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిన పోలీసులు...**

**- గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలి..- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ...**





**భద్రాద్రి కొత్త గూడెం జిల్లా /ఇల్లందు/అక్షరం న్యూస్ :**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను సూచనలతో గుండాల పోలీసుల ఆధ్వర్యంలో అడవిరామవరం గుత్తి కోయ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను లు పాల్గొన్నారు. ఆళ్లపల్లి మండలం అడవిరామవరంలో చత్తీస్గఢ్ రాష్ట్రం నుండి వలస వచ్చి కొన్నేళ్ళుగా నివాసముంటున్న ఆదివాసీలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ తెలియజేసారు. ఇందులో భాగంగా ముందుగా గ్రామంలో నివసించే కుటుంబాలకు వైద్య బృందంతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ముందుగా ఆళ్లపల్లి మీదుగా మర్కోడు చేరుకొని అక్కడ నుండి ద్విచక్ర వాహనాలపై దత్తమైన అటవీ ప్రాంతంలో నుండి అధికారులు అడవిరామవరం గ్రామానికి చేరుకోవడం జరిగింది. అక్కడికి చేరుకున్న ఎస్పీ ముందుగా గ్రామ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం గ్రామ ప్రజలకు ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్, గుండాల పోలీస్ వారి సహకారంతో దుప్పట్లు, సోలార్ లైట్లను, నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే వలస ఆదివాసీ ప్రజల అభివృద్ధి కోసం పోలీస్ శాఖ ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ కృషి చేస్తుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని జిల్లా యంత్రాంగం, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని యువత, పిల్లలు మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించి మెరుగైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు. మావోయిస్టులు వారి స్వార్ధ ప్రయోజనాల కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకొని ఆదివాసి ప్రజలను కనీస సౌకర్యాలకు దూరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిషేధిత మావోయిస్టులకు మనుగడ లేక మావోయిస్టు పార్టీ దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని తెలియజేశారు. ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక పోలీసు అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న 120 మంది గ్రామ ప్రజలకు ఏర్పాటు చేసిన సహపంక్తి విందులో అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన గుండాల సీఐ రవీందర్, టేకులపల్లి సీఐ సురేష్, ఎస్సైలు రాజమౌళి, రతీష్, శ్రీకాంత్, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వైద్య సేవలు అందించడానికి వచ్చిన వైద్యురాలు సంఘమిత్ర , సుదీప్ గారి బృందానికి ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సభ్యులు సొందు పాషా గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.

# ప్రజలకు చేరువయ్యేలా వైద్య ఆరోగ్య శాఖ పని తీరు మెరుగుపర్చుకోవాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-అంగన్వాడి టీచర్ల సమన్వయంతో నిక్షయ శిబిర ప్రోగాం ను విజయవంతం చేయాలి**

**- ప్రతి నెలా ఆర్.బీ.ఎస్.కే పని తీరు పై కన్వర్జేన్స్ సమావేశం నిర్వహణ- డెలివరీ వివరాలు ఆన్ లైన్ పోర్టల్ లో డిసెంబర్ 31 లోపు నమోదు చేయాలి**

**- ఆసుపత్రిలో సివిల్ పనులు సకాలంలో పూర్తి కావాలి- వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-17 అక్షరం న్యూస్**

ప్రజలకు చేరువయ్యేలా వైద్య ఆరోగ్య శాఖ పని తీరు మరింత మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పెద్దపల్లి జిల్లాలో వైద్యారోగ్య శాఖ పనితీరు గత కొన్ని మాసాలుగా గణనీయంగా మెరుగైందని, ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా మన పనితీరును ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అందిస్తున్న కంటి శస్త్ర చికిత్సలు, డెంటల్ సేవలు, ఆర్థోపెడిక్ సేవలు, ఫిజియోథెరపీ సేవలు, సైకాలజీ సేవలు, డయాగ్నొస్టిక్ హబ్ మొదలగు అంశాలను ప్రజలు విస్తృతంగా వినియోగించేలా చూడాలని అన్నారు. క్షయ వ్యాధి నివారణ కోసం జిల్లాలో 100 రోజుల పాటు చేపట్టిన నిక్షయ శిబిర కార్యక్రమం అమలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. అంగన్వాడి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ వీలైనంత ఎక్కువ మంది క్షయ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి పరీక్షల నిర్వహించాలని, నిక్షయ శిబిర ప్రోగాం ను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.ఆస్పత్రిలో గర్భిణీ మహిళలకు అందుతున్న 102 వాహన సేవలు పక్కాగా ఉండాలని అన్నారు. ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ తక్కువగా నమోదయ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది క్షేత్రస్థాయి తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. డెలివరీలకు సంబంధించి ఎం సి హెచ్ పోర్టల్ లో వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, నవంబర్ 30 వరకు జరిగిన డెలివరీ ల వివరాలను డిసెంబర్ 31 లోగా అప్లోడ్ చేయడం పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. మన ఆస్పత్రులకు వచ్చే రోగులతో మన సిబ్బంది ప్రవర్తన సరిగా ఉండే విధంగా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు సిబ్బందికి అవసరమైన శిక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రుల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. జిల్లాలో ఆసుపత్రుల విస్తరణ అభివృద్ధి కోసం చేపట్టిన వివిధ రకాల పనుల పురోగతి అంశాలను కలెక్టర్ రివ్యూ చేస్తూ సివిల్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ ఏజెన్సీ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లకు నెలకు 18వేలు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించండి

**పి.జయ లక్ష్మీ, రాష్ట్ర అధ్యక్షురాలు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్**



సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15 న నిర్మల్ జిల్లాలో ప్రారంభమైన రాష్ట్ర బస్సు జాత మంగళవారం ఉదయం 10 గంటలకు గోదావరిఖని కి చేరుకుంది.ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి నాయకత్వంలో సీఐటీయూ నాయకులు, ఆశా కార్యకర్తలతో మున్సిపల్ కార్యాలయం, అంబేద్కర్ విగ్రహం వద్దజాత బృంద నాయకులు పి.జయ లక్ష్మీ , ఆర్.నీలాదేవి, పి.గంగమని,ఆర్.సాధన, ఎన్.పద్మ, కె.సునీత, ఎం.బాలమని స్వాగతం పలికారు. అనంతరం జాత బృంద నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.పి.జయ లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. బి.ఆర్.ఎస్. కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తమని,వేతనాలు పెంచుతామని,దీంతో పాటు ఉద్యోగ భద్రత కల్పిస్తాం అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో పొందుపరచడం జరిగిందని అన్నారు.ఆశాల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ వాటిని అమలు చేయలేదని అన్నారు.ఈ మధ్యకాలంలోఅశాలకు ఫిక్సిడ్ వేతనం 18 వేలు ఇవ్వాలని,ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరోగ్యశాఖా మంత్రి గారికి,రాష్ట్ర ఉన్నతాధికారులకు మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యే లకు,మంత్రులకు ఆశా వర్కర్స్ అనేకసార్లు వినతి పత్రాల ద్వారా విజ్ఞప్తులు చేయడం జరిగింది.అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్స్ సమస్యలు పట్టించుకోక పోవడం వల్లనే ఈ రోజు బస్సు జాత చేయాల్సి వచ్చిందని అన్నారు. ఈ బస్సు జాత డిసెంబర్31 వరకు కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికైన ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు నెలకు 18 వేల వేతనం నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ. ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా దేశ వ్యాప్తంగా సీఐటీయూ స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని అనేక పోరాటాలు నిర్వహిస్తుంది.దీని ఫలితంగా 2013లో జరిగిన 45వ లేబర్ ఇండియన్ కాన్ఫరెన్స్ సమావేశం స్కీం వర్కర్లలో భాగమైన ఆశాలను కార్మికులుగా గుర్తించి,కనీస వేతనాలు,పి.ఎఫ్,ఇ.ఎస్.ఐ. ఉద్యోగ భద్రత కల్పించాలని తీర్మానం చేసింది. కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు గడిచినా ఆ సిఫారసులను మాత్రం అమలు చేయడం లేదన్నారు.ఇప్పటికైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అశాల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆందోళనలు, పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి ఎం.రామా చారి, ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, జిల్లా కమిటీ సభ్యులు నెర్వట్ల నర్సయ్య, జి.లక్ష్మారెడ్డి, ఆశా కార్యకర్తలుపుష్ప లత,రాజ కుమారి, నాగ జ్యోతి, సిహెచ్.రాధ, ఎ.శ్రీలత, ఎన్.మంజుల,టి.సృజన,దీప,మహేశ్వరి,సుజాత,వాణి,వర లక్ష్మీ, రాజయ్య,టి.నరహరి, రవి,బాల కృష్ణ, ఎ.నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలి

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు.**



**ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 17/ అక్షరం న్యూస్:-**

లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన కేసు లను ఉపసంహరించుకొని వారిని వెంటనే విడుదల చేయాలని భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు గంప రాంబాబు డిమాండ్ చేశారు.బాధిత రైతులకు అండగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమ ర్పించారు.ఈ సందర్భంగా గంప రాంబాబు మాట్లాడుతూ.. ఫార్మసిటీ నిర్మాణం కోసం గిరిజన రైతుల నుండి బలవంతంగా భూములు గుంజుకునే ప్రయత్నాన్ని వ్యతిరేకించి భూములు కాపాడుకున్న రైతాంగానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.కెసిఆర్ ప్రభుత్వ హయాంలో సేకరించిన భూమిని కాదని పేద రైతుల సాగులో ఉన్న భూములను గుంజు కోవడం దుర్మార్గం అని అన్నారు.రైతుల ప్రభుత్వ మని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రైతుల చేతులకు బేడీలు వేయడం హేయమైన చర్య అన్నారు. ఆరు గ్యారంటీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దె నెక్కి రైతులకు మొండి చేయి చూపించిందని అన్నారు.రెండు లక్షల రూపాయలు రుణమాఫీ పూర్తిస్థాయిలో చేయలేదని ఎద్దేవా చేశారు. గిరిజన పేద రైతుల పట్ల ప్రభుత్వ నిరంకుశ వైఖరి విడనాడాలన్నారు.బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి దర్ర దామోదర్,సీనియర్ నాయకులు చిడెం రవికుమార్,వేల్పూరి లక్ష్మీ నారాయణ,ముదుంబా శ్రీనివాస్,జాగర శివాజీ యాదవ్,జాగర శాంతమూర్తి యాదవ్,పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి,జానకమ్మ,జక్కుల సమ్మయ్య,గడ్డం వివేక్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పెట్టే రైతుల చేతులు సంకేళ్లా....

## ఇది ప్రజా పాలన కాదు పోలీస్ పాలన

**రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నం పెట్టే రైతుల చేతులు సంకేళ్లా....ఇది ప్రజా పాలన కాదు పోలీస్ పాలన ...**





**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

లగచర్ల రైతులకు పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...లగచర్ల బాధితులకు న్యాయం చేయాలినిరైతులపై పెట్టినా కేసులు ఎత్తి వేయాలి డిమాండ్ చేశారు. భూమలివ్వని రైతులపై థర్డ్ డిగ్రీ... అక్రమ కేసులా అని ప్రశ్నించారు.రాష్ట్రం లో నిరంకుశ పాలన సాగుతోందని రైతు బతికే పరిస్థితి ఈ రాష్ట్రం లో లేదన్నారు. గిరిజన రైతులకు సంకేళ్లా సిగ్గు... సిగ్గని ఇది లూటీ రాజ్యం లాఠీ రాజ్యమన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్ బోడ్డు రవీందర్ పర్లపల్లి రవి జిమ్మిబాబు నూతి తిరుపతి తోకల రమేష్ సట్టు శ్రీనివాస్ పిల్లి రమేష్ కుడుదుల శ్రీనివాస్ ముద్దసాని సంధ్యా రెడ్డి యాసర్ల తిమ్మెతి నిట్టూరి రాజు వడ్లూరి రాములు వెంకన్న అవునూరి వెంకటేష్ కనకలక్ష్మి గుంపుల లక్ష్మి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఐటీని అభివృద్ధి చేసి చూపిస్తాం

**-గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నాం**

**-రాష్ట్రంలో ఐటీ కంపెనీ ఎక్కడికి పోలేదు**

**-నూతన పెట్టుబడులతో రాష్ట్ర అభివృద్ధి సుసాధ్యం**

**ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 17 అక్షరం న్యూస్:**

తెలంగాణలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంగళవారం అసెంబ్లీలో ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. అసెంబ్లీలో మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగిస్తూ .... రాష్ట్రంలో నూతన పెట్టుబడులతో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన తెలిపారు. ఫోక్ సాంగ్ కంపెనీ ఎక్కడికి పోలేదని ఆయన గుర్తు చేశారు. ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు పకడ్బందీగా ప్రణాళిక రచించినట్లు ఆయన పేర్కొన్నారు. గతం ప్రభుత్వం చేసిన తప్పిదాలను సవరించుకొని నూతన పెట్టుబడులను ఆకర్షించేలా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులన్నిటికీ వడ్డీని కడుతున్నామని, తాజా మాజీ సర్పంచుల బిల్లులు విడుదల అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని ఐటి రంగంగా అభివృద్ధి చేసేందుకు నూతన ప్రభుత్వం పనిచేస్తున్న విషయాన్ని విపక్షాలు గుర్తించాలని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో నూతన పెట్టుబడులను ప్రోత్సహించేలా చిన్న ఇండస్ట్రీలను ఏర్పాటు సులభతరం చేసేలా ఎమ్ ఎస్ఎంఈ పాలసీని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఐటి అభివృద్ధి అంశా పైన ప్రభుత్వం ప్రణాళిక రచిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్, ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ ఇటువంటి టెక్నాలజీల పైన కొత్త ఆలోచనలతో ముందుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పించేలా ఐటీ రంగాన్ని విస్తరించి, యువతకు నైపుణ్యాలు నేర్పిస్తామని ఆయన పేర్కొన్నారు. నూతన ఐటీ పార్కులను ఏర్పాటు చేసి డేటా సెంటర్లను అభివృద్ధి చేస్తామని ఆయన వివరించారు. అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# పోడు భూములపై ఆదివాసులకు హక్కు కల్పించాలి

**ఏ.ఎస్.పి.ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్.**



**ములుగు/నూగూరు వెంకటాపురం/డిసెంబర్ 17/అక్షరం న్యూస్:-**

ఆదివాసుల సాగులో ఉన్న పోడు భూములపై హక్కులు కల్పించాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ డిమాండ్ చేశారు.మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో ఆసంఘం మండల ఉపాధ్య క్షులు తాటి రాంబాబు అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సతీష్ మాట్లాడుతూ..భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ లో ఆదివాసులకు ప్రత్యేక చట్టాలు ఉన్నాయన్నారు.ఆచరణలో చట్టాలన్నీ ఘోరం గా విఫలమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. 1/70 చట్టం అమల్లో ఉన్న ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏ అధికారులు ఆదివాసీల అభివృద్ధిపై ఉదాసీన వైఖరిని ప్రదర్శిస్తున్నారని అన్నారు. పోడు భూములపై ఆదివాసులకు హక్కు కల్పిం చకుండా అటవీ అధికారులతో కలిసి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దౌర్జన్యంగా భూములను నుండి గెంటివేయాలని చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రామచంద్రాపురం,ముత్తారం,తిప్పాపురం,సీతారాంపురం గ్రామాలలో ఆదివాసులు సాగు చేస్తున్న పోడుభూములకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.ఈకార్య క్రమంలో మడకం రమేష్,తుమ్మ సురేష్ కోర్స సారయ్య,తాటి శ్రీను,సోడి రాజు,మడకం దేవి, కుంజ జానకి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలు మరింత మెరుగ్గా నిర్వహించాలి

**....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లిలిగర్భిణీ స్త్రీల ఆరోగ్యాన్ని రెగ్యులర్ గా మానిటర్ చేయాలి**

**ప్రీ స్కూల్ లో పిల్లలకు బోధన పకడ్బందీగా జరగాలి**

**పోషక లోపం గల పిల్లలకు బాలామృతం ప్లస్ సరఫరా చేయాలి**

**మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**




**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్-17 అక్షరం న్యూస్**

జిల్లాలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను మరింత మెరుగ్గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మహిళా శిశు దివ్యాంగుల సంక్షేమ శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. అంగన్ వాడి కేంద్రాల పనితీరు, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందుతున్న సేవలు లబ్ధిదారుల వివరాలు, ప్రీ స్కూల్ నిర్వహణ, అనేమియా నివారణ మొదలగు వివరాలను కలెక్టర్ సంక్షేమ అధికారి అడిగి తెలుసుకున్నారు. నెలలో ఎన్ని అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేశారు, అక్కడ గమనించిన పరిస్థితులు మొదలగు వివరాలను కలెక్టర్ సూపర్వైజర్ లను ఆరా తీశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి అంగన్ వాడి కేంద్రాల నిర్వహణ మరింత మెరుగు కావాల్సిన అవసరం ఉందని, పిల్లలకు యూనిఫామ్ ఎక్కడా కనపడలేదని, అంగన్ వాడి టీచర్లు సమయపాలన పాటించడం లేదని, కేంద్రాల నిర్వహణ శుభ్రంగా లేదని, ఈ పరిస్థితుల్లో వెంటనే మార్పులు రావాలని కలెక్టర్ సూపర్ వైజర్ లకు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలను సకాలంలో ఓపెన్ చేయాలని, పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేయాలని, పిల్లలు శుభ్రంగా ఉండాలని, బురద, చెత్త లో ఆడుకుంటున్నట్లు పిల్లలను గమనిస్తే టీచర్ల నుంచి సూపర్ వైజర్, సిడిపిఓ వరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. సామ్, మాల్ న్యూట్రిషన్ సంబంధించి వాస్తవిక పరిస్థితులు రిపోర్ట్ చేయాలని, ఎంత ఎక్కువ మంది గుర్తిస్తే అంత మంచిదని కలెక్టర్ తెలిపారు. గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకుంటున్నారో లేదా, ఐరన్ మాత్రలు వేసుకుంటున్నారా అనే అంశం పై నిరంతరం పర్యవేక్షణ చేయాలని, గర్భిణీ మహిళలకు సంబంధించి ప్రతి అంశాన్ని ట్రాక్ చేసుకునేలా అంగన్వాడీ కేంద్రాల వద్ద వ్యవస్థ ఏర్పాటు చేయాలని, గర్భిణుల ఏఎన్సీ రిజిస్ట్రేషన్, చెక్ అప్ సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రీ స్కూల్లో పిల్లల అటెండెన్స్ తగ్గకుండా చూసుకోవాలని, అంగన్ వాడి కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా పరీక్షించాలని, పిల్లలకు యూనిఫామ్ సరిగ్గా ఉండాలని, ప్రతి సూపర్ వైజర్ పరిధిలో ఉన్న అంగన్ వాడి కేంద్రాల సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించాలని, అనవసరమైన ధర్నాలకు ఆస్కారం ఇవ్వవద్దని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదలను 100% మానిటరింగ్ చేయాలని, పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ సరఫరా అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. అంగన్ వాడి కేంద్రాలలో గుడ్లు, బాలామృతం ప్లస్ కు ఎటువంటి లోటు రాకుండా చూసుకోవాలని అన్నారు. పోషణ లోపంతో ఎత్తు తక్కువ, బరువు తక్కువ గల పిల్లలను గుర్తించాలని, వారి కోసం నిర్దేశించిన సూపర్వైజడ్ సప్లిమెంట్ ఫీడింగ్ ప్రోగ్రాం సంబంధించిన వీడియోలు గ్రూపులలో షేర్ చేస్తూ, ఆ కార్యక్రమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. సంక్రాంతి నాటికి జిల్లాలో అనాథ శరణాయాలకు, అనాథ పిల్లలకు సంబంధించిన సంపూర్ణ వివరాలను సేకరించి నివేదిక అందించాలని కలెక్టర్ అన్నారు. ఆర్.బి.ఎస్.కే వైద్యుల వచ్చి వైద్య పరీక్షలు నిర్వసిస్తున్నారా, పిల్లలకు ఎవరికైనా గుండె సంబంధిత జబ్బులు మొదలగు ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని పిల్లలకు మెరుగైన వైద్యం తక్షణం అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం రంగంపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న సఖి కేంద్రం భవనాన్ని కలెక్టర్ సందర్శించి పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేసి , జనవరి 1 నూతన సంవత్సరంలో ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఈఈ పంచాయతీ రాజ్ ను కలెక్టర్ ఆదేశించారు. లిఎస్సీ రెసిడెన్షియల్ హాస్టల్ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీలి చేసి విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను పరిశీలించారు. లిసుల్తానాబాద్లి లో నిర్మాణం అవుతున్న వృథాశ్రమం, బాలల సదనం పనులు పరిశీలించి, త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిలింగ్ ఫర్ ఇండియా పెద్దపల్లి జిల్లా జాయింట్ సెక్రటరీ గ చందా చంద్రకాంత్ నియామకం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**



, గోదావరిఖని కి చెందిన చందా చంద్రకాంత్ ని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పెద్దపల్లి జిల్లా జాయింట్ సెక్రెటరీగా నియమించారు. ఈ మేరకు జాతీయ అధ్యక్షులు చెన్నుపాటి శ్రీకాంత్ జాతీయ ప్రధాన కార్యదర్శి నందం నర్సింహులు ఉత్తర్వులు జారీ చేశారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొండల రాజేందర్ కుమార్ సూచనల మేరకు ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా చందా చంద్రకాంత్ మాట్లాడుతూ సమస్య మీది.. పరిష్కారం మాది.. అంటూ దళిత పీడిత పేద బలహీన ప్రజల అణగారిన కులాల వారికి అగ్రవర్ణ కులాలలో ఉండబడే పేద ప్రజలకు నిస్వార్థంగా పనిచేస్తానన్నారు. మానవహక్కుల ఉల్లంఘణ లేని సమాజం కోసం అహర్నిశలు కష్టపడతానన్నారు. ప్రజా సమస్యల పట్ల బాధ్యతతో పనిచేస్తానని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసారు. నా నియామ కానికి సహకరించిన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా జాతీయ స్థాయి నాయకులకు మరియు స్టేట్ మరియు పెద్దపల్లి డిస్టిక్ ప్రెసిడెంట్ కొండల రాజేందర్ కుమార్ కి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## సింగరేణి రెస్క్యూ లో 25 ఏళ్లు సర్వీస్ చేసిన ఉద్యోగులకు అవార్డులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :**



సింగరేణి రెస్క్యూ విభాగంలో ఇరవై ఐదు సంవత్సరాలుగా సేవలు చేస్తునందుకు గాను గుర్తించి సింగరేణి యాజమాన్యం అవార్డులు అందజేస్తున్నదని ఉద్యోగి చల్లా రవీందర్ రెడ్డి తెలిపారు.సింగరేణి రెస్క్యూ సేవలు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కోల్ ఇండియా హెడ్ క్వార్టర్ అయినటువంటి జార?ండ్ రాష్ట్రంలో గల ధన్బాద్ లో ఈనెల 20 తారీకు రోజు జరిగే ఆల్ ఇండియా రెస్క్యూ పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని ఇందులో సింగరేణి సంస్థలో వివిధ హొదాలలో పని చేసి రెస్క్యూ సర్వీసులో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి ఘనంగా సన్మానించి అవార్డు అందజేయడం జరుగుతుంది అని అన్నారు. ఇందుకు గాను రామగుండం ఏరియా నుండి 12 మందిని సింగరేణి వ్యాప్తంగా మొత్తం 28 మందిని ఎంపిక చేసి ఈ అవార్డును అందజేయడం జరుగుతుంది అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి రామగుండం ఏరియా నుండి వెళుతున్న రిస్క్యూ ఉద్యోగులు ఈరోజు అయోధ్య శ్రీరాముని దర్శించుకుని కాశీకి బయలుదేరినట్లు చల్లా రవీందర్ రెడ్డి తెలిపారు

## ఆకాంక్షిత జిల్లా అభివృద్ధికి బ్యాంకర్లు సహకరించాలి

**ౖజిల్లా అభివృద్ధిలో భాగంగా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చిన్న తరహా పరిశ్రమలు స్థాపించాలి**

**ౖజిల్లాలో ముద్ర లోన్ మంజూరు శాతం. ఎందుకు తగ్గుతోంది....?**

**ౖరుణాల అందించడంలో అన్ని బ్యాంకులు సహకరించాలో అడిషనల్ సెక్రటరీ డిఎఫ్ఎస్, జిఓఐ దా ఏం.పి.తంగిరాల**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.1 అక్షరం న్యూస్ :**




జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు రుణాల అందించడంలో అన్ని బ్యాంకులు సహకరించాలని డాక్టర్ ఏం.పి. తంగిరాల అడిషనల్ సెక్రటరీ డి ఎఫ్ఎస్, జిఓఐ సూచించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ హాల్ నందు నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకు అధికారులు మరియు జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి నిర్వహించారు. సమీక్ష సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలోభాగంగా విద్య, వైద్య ఆరోగ్యశాఖ, సంవర్ధక శాఖ, గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ తదితర శాఖలు జిల్లాలో చేపడుతున్న అన్ని కార్యక్రమాలను శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర సభ్యులకు వివరించారు. జిల్లాలో నీటి కుంటలు, కెనాల్ బండ్ ప్లాంటేషన్, మునగ సాగు మరియు మట్టితో ఇటుకల తయారీ వంటి కార్యక్రమాల గురించి కలెక్టర్ సభ్యులకు వివరించారు. ఎస్ఐ.డి.బి.ఐ బ్యాంకు వారు ఎం.ఎస్.ఎంఈ లకు కంపారిజన్ బయో గ్యాస్ ప్లాంట్ కోసం కెనరా బ్యాంక్, తేనెటీగల పెంపకం, డ్రాగన్ ఫ్రూట్ సాగు, జీడి పంట వంటి పంటల విస్తరణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చిన్న తరహా పరిశ్రమలు, కమ్యూనిటీ పశువుల షెడ్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టడానికి సహాయ సహకారం అందించాలని అడిషనల్ సెక్రటరీ, డీఎఫ్ఓ వారిని కోరారు. ఆకాంక్షిత క్రమంలో భాగంగా ఏఎంసీ రిజిస్ట్రేషన్, ఆసుపత్రులలో డెలివరీ, ఇప్పుడే పుట్టిన శిశువులకు తల్లిపాలు తాగించడం వంటి తదితర అంశాలలో పురోగతిపై అడిషనల్ సెక్రటరీ అధికారులను అభినందించారు. అనంతరం డాక్టర్ ఏం పి తంగిరాల అడిషనల్ సెక్రటరీ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎం జన్ ధన్ యోజన ముద్ర రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో ముద్ర లోన్ మంజూరు ఎందుకు తక్కువగా జరుగుతోందని బ్యాంక్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి 100 శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చిన్న తరహా పరిశ్రమలు స్థాపించాలని పేర్కొన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో భాగంగా జిల్లాలో ప్రధానమంత్రి సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం జనధన్ యోజన పథకాలను పంచాయతీ సెక్రటరీలు అత్యధిక లక్ష సాధన పూర్తి చేసిన పదిమందికి జనవరి 26 రిపబ్లిక్ డే రోజున సన్మానం మరియు ప్రశంసా పత్రాలు అందజేపడతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ రెడ్డి, అన్ని బ్యాంకుల అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 17 అక్షరం న్యూస్:

పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామంలో పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన ఎం ఎం ఎస్ ఆసుపత్రి వారి ఉచిత వైద్య శిబిరానికి మంగళవారం భారీ స్పందన లభించింది. డాక్టర్ మోయిన్ పాషా జనరల్ ఫిజీషియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరంలో గ్రామం నుండి సుమారు 150 మంది వివిధ పరీక్షలను చేయించుకున్నారు. ఇందులో బిపి షుగర్ థైరాయిడ్ మరియు ఇతరత్రా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే ఈ వైద్య శిబిరానికి గ్రామంలోని ప్రజలతోపాటు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో సిబ్బంది ప్రీతి, సానియా, జోగేష్, సుమన్, నా జోఫర్ హాజరయ్యారు.

## కాంట్రాక్ట్ కార్మికుల వేతన జి.ఓ నంబర్ 22 అమలు చేయండి

**సింగరేణి ఎన్టిపిసి , కెశోరం, కాంట్రాక్టు కార్మికుల గొంతుగా అసెంబ్లీ సమావేశాల్లో కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన ఎమ్మెల్యే లియంగ్ ఇండియా పిజికల్ ఎడ్యుకేషన్ బిల్లు పై చర్చ**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు దాదాపుగా 36 అకాడమీల తోటి పల్లె ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను సైతం గుర్తించి వారిని క్రీడాకారులుగా తీర్చిదిద్దున ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రాష్ట్ర అసెంబ్లీలో చర్చ సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ అన్నారు.భారతదేశం లోని మన ప్రాంత క్రీడాకారులను జాతీయ స్థాయిలో ప్రోత్సాహకాలు అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని చెప్పారు.ఆనాటి క్రీడా శాఖ మంత్రి వర్యులు హైదరాబాద్ లో మకాం వేసి ప్రభుత్వ నిర్ణయాలను మెచ్చుకోవడం జరిగిందిఆలాంటి కార్యక్రమాలు గత 10 సంవత్సరాల కాలంలో తుగ్గలో తొక్కిన చరిత్ర బి.ఆర్.ఎస్ పార్టీది అన్నారు.తెలంగాణ రాష్ట్రం కు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక క్రీడాకారులకు అనేక ప్రోత్సాహకాలు ఇవ్వడం జరుగుతున్న తరుణంలో రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.జీవో 22 ఇవ్వడం హర్షనీయం ... ఎమ్మెల్యేనేను ప్రాతినిధ్యం వహిస్తున్న రామగుండం కార్మిక ప్రాంతం , ఇక్కడ సింగరేణి , ఎన్టీపీసీ, కెశోరం సంస్థల లో సుమారుగా 25 వేల మంది కార్మికుల విధులు నిర్వహిస్తున్నారువారు చేస్తున్న పనికి సరైన వేతనాలు అందడం లేదు అని ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి జి.ఓ. నంబర్ 22 ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ప్రభుత్వానికి మా కార్మికుల పక్షాన ధన్యవాదాలుజి.ఓ. 22 ను త్వరితగతిన అమలు చేసి నా ప్రాంత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరడం జరిగింది.దీనితో పాటుగా మున్సిపల్ కార్మికులకు సంబంధించిన వేతనాల గురించి త్వరగా నిర్ణయం తీసుకోని రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి 50 డివిజన్లలో ఉన్న కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయి అని గౌరవ ఎమ్మెల్యే వివరించారు.

## కార్పొరేషన్ ఏర్పాటుతోనే పారిశ్రామిక ప్రాంతాలైన కొత్తగూడెం, పాల్వంచ అభివృద్ధి

**- కేటీపీఎస్ నందు 800"మెగా విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించాలి**

**అసెంబ్లీ సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.17/ అక్షరం న్యూస్:**

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న తన ప్రతిపాదలపై ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టేవిదంగా చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పీకరును కోరారు. మంగళవారం జరిగిన అసెబ్లీ సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ, పరిసర గ్రామాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటుపై వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అడ్డుగా ఉందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. 1950 ప్రెసెడెంషియల్ ఆర్డరుపై గతపాలకులకు, అధికారులకు సరైన అవగాహన లేకపోవడం, ఆర్డర్ అర్ధంచేసుకోవడంలో లోపం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అదేవిధంగా పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికల నిర్వహణకు ఆటంకంగా మారిందన్నారు. ఇలాంటి సాంకేతిక లోపాలను అధిగమించి కార్పొరేషన్ ఏర్పాటు, పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాల్సి వుందన్నారు. పాల్వంచ కేటీపీఎస్ నందు 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని త్వరితగతిన ప్రారంభించాలని కోరుతున్నానన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు విషమై పలుమార్లు జిల్లా మంత్రుల సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, కార్పొరేషన్ ఏర్పాటుతో పారిశ్రామిక ప్రాంతాలైన కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలతోపాటు పరిసర గ్రామాలు మరింత అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు.

## ముగిసిన బాస్కెట్ బాల్ జిల్లా జట్ల ఎంపికలు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.17/అక్షరం న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ 2024 పోటీలలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదేశాలతో జిల్లా యువజన క్రీడల అధికారి పరదామ రెడ్డి అధ్యక్షతన సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు జాన్సన్ దేవిడ్ (బాబు) మనీ నాయుడు ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతి మైదానంలో జిల్లా బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించి, సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలో పాల్గొనే జిల్లా బాస్కెట్ బాల్ పురుషుల, స్త్రీల జట్లను ఎంపికలు చేసినట్లు తెలిపారు. ఈ జిల్లా పోటీలకు గాను జిల్లా నలుమూలల నుండి సుమారు 120 బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో నుండి అత్యద్భుతమైన ఆటను ప్రదర్శించిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 27 నుండి 30 వరకు హైదరాబాదులో నిర్వహించు రాష్ట్రస్థాయి సీఎం కప్ 2024 పోటీలకు పంపించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరందామ రెడ్డి తెలిపారు. ఈ పోటీలో భాగంగా డివైఎస్ఓ ఆఫీస్ స్టాఫ్ తిరుమల రావు, లక్ష్మణ్, సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల గురించి సమీక్షించిన ఆర్జీవన్ జిఎం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల గురించి ఈరోజు ఆర్జీ.1 జియం కార్యలయం సమావేశ హాలు లో గోదావరిఖనిలోని వివిధ పాటశాలల కరాస్పండెంట్స్, డ్యాన్స్ మాస్టర్స్, సేవా సభ్యులతో సాంస్కృతిక కార్యక్రమ ములు మరియు తిను బండారాల ఫుడ్ స్టాల్స్, ఆకట్టుకునే ఎక్జిభిషన్ షో ఏర్పాట్ల గురించి మంగళవారం ఆర్జీ. 1 జియం శ్రీ లలిత్ కుమార్ , సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జియం లలిత్ కుమార్ మరియు సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈ నెల తేది. 23 న రామగుండం ఏరియా-1 లోని స్థానిక జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం లో అంగరంగ వైభవముగా నిర్వహించుటకు తగిన విధముగా ఏర్పాట్లు చేస్తున్నామని వీటి కనుగుణంగా పలు ఆకట్టుకునే వీనుల విందైన పలు సాంస్కృతిక కార్యక్రమములు ఉండాలని వీటికి సంబంధించిన పాటశాలల కరాస్పండెంట్స్ మరియు డ్యాన్స్ ఇనిస్టిట్యూట్ వారు ఇప్పటినుండే ఎంపికలు చేసి శిక్షణ ఇవ్వలని తెలిపారు. ఇట్టి సాంస్కృతిక కార్యక్రమములు ఇచ్చే వారు తేది. 20.12.2024 రోజున స్థానిక ఆర్.సిఒఎ క్లబ్ నందు సాంస్కృతిక కార్యక్రమముల రిహార్సల్స్ ఉంటాయని ఇందులో ఎంపిక చేసిన వారిని మాత్రమె ప్రదాన వేడుకలకు పంపడం జరుగుతుందని తెలిపారు. మరియు ఇదేవిధంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తేది. 19.12.2024 రోజున ఆర్జీ. 1 ఉద్యోగుల క్వార్టర్స్ కు గృహ శోభ పోటీలు నిర్వహించబడతాయని తెలిపారు. మరియు తేది. 19.12.2024 రోజున సింగరేణి ఏరియా హాస్పటల్ నందు సాయంత్రం 4.00 గంటలకు వెల్ బేబి షో పోటీలు, బేబి కింగ్, బేబి క్వీన్, ప్రిన్స్, ప్రిన్సేస్ పోటీలు నిర్వహించ బడతాయని తెలిపారు. ఈ పోటిలలో ఆర్జీ. 1 ఉద్యోగుల 5 సంవత్సరములలోపు బాల బాలికలు పాల్గొనాలని తెలిపారు. ఆలాగే తేది. 20.12.2024 రోజున దీపాళంకరణ ముగ్గుల పోటీలు జియం కాలని గ్రౌండ్ నందు సాయంత్రం 5.00 గంటలకు నిర్వహించబడునని తెలిపారు. తేది. 21.12.2024 మధ్యాహ్నం 3.00 గంటలకు మహిళలకు ఆటల పోటీలు నిర్వహించబడునని తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆకట్టుకునే పలు సాంస్కృతిక కార్యక్రమములు నిర్వహించాలని సింగరేణి సేవ సమితి సభ్యులు వివిధ తిను బండారాలు ఫుడ్ స్టాల్స్, ఎక్జిభిషన్ షో పెట్టాలని త్వరలో జరుగు ఈ కార్యక్రమాన్ని అందరు పాల్గొని విజయవంతం చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమములో డిజియం పర్సనల్ డి. కిరణ్ బాబు, సేవా కో అర్డినేటింగ్ అధికారి హన్మంతరావు, సేవా సెక్రటరి శిరీష, సేవా జాయింట్ సెక్రటరి బీన సింగ్, సేవా సమితి కో ఆర్డినేటర్ మేడి తిరుపతి, సేవ సభ్యులు డ్యాన్స్ మాస్టర్స్, పాటశాలల కరస్పాండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# మా భూములు ఇవ్వం అన్నందుకు జైల్లో పెట్టడం అమానుషం

## రైతులకు సంకెళ్లు వేయడం కాంగ్రెస్ నిరంకుశ పాలనా -పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 17 అక్షరం న్యూస్**



మా భూములు ఇవ్వం అన్నందుకు లగచర్ల రైతులను జైల్లో పెట్టడం అమానుషం అని పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అమానవీయ అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ చౌరస్తాలో గల డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ లగచర్ల రైతులపై కాంగ్రెస్ దమనకాండను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు మేం భూములు ఇవ్వం అన్నందుకు ఆ రైతులపై కేసులు పెట్టి జైల్లో పెట్టిన సందర్భంలో ఆరైతులలో ఒక రైతు గుండె నొప్పి వస్తుందని ఆసుపత్రికి తీసుకు వెళుతూ మానవత్వాన్ని మరచిపోయి ఆ రైతుకు సంకెళ్లు వేసి హాస్పటల్ కు తీసుకువెళ్లడం శోచనీయం అన్నారు ఇటువంటి చర్యలను తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామన్నారు రైతు అని చూడకుండా అందున గిరిజన రైతు వయస్సు పైబడిన వారు అని చూడకుండా బేడీలు వేసి తీసుకు వెళ్లడం ఎంతవరకు సమంజసం అన్నారు అసలు ఆ రైతు చేసిన నేరం ఏమిటని వాళ్ల భూములు ఎటువంటి ఫార్మాసిటీనకు ఇవ్వము మేము బ్రతకాలి ఇక్కడ కాకుండా ఎక్కడైనా పెట్టుకోండి అంటే వాళ్ల మీద కక్ష కట్టి వాళ్లను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తూ వాళ్లను జైల్లో పెట్టి వాళ్లను హింసించే విధానాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తా ఉందని ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు రైతులనే ఆలోచన లేకుండా దేశానికి అన్నం పెట్టే రైతును ఈ విధంగా హింసించడం చాలా ఘోరమైన విషయమని ఇటువంటి దాన్ని తప్పకుండా సరిదిద్దుకోవలసిన అవసరం ఉందన్నారు ఎవరైనా కూడా రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని పూర్తిస్థాయిలో చేయకుండా రైతుబంధు ఇస్తామని రైతుబంధు ఇవ్వకుండా కౌలు రైతులకు 12000 ఇస్తామని దాన్ని ఎగ్గొట్టి ఈ విధంగా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో మోసం చేసిందన్నారు అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి రైతుల ఆదుకోవాలని అలాగే అమాయకులైన లగ చర్ల రైతులకు న్యాయం చేయాలని వారిపై పెట్టిన కేసులను ఎత్తివేసి వారిని జైలు నుండి విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్ కౌన్సిలర్లు పి చంద్రశేఖర్ నాంసాని సరేష్ బాబు రేవల్లి స్వామి లైసెటట్టి బిక్షపతి కో ఆప్షన్ సభ్యులు పహీమ్ రామగిరి చంద్రమౌళి పట్టణ నాయకులు పెంచాల శ్రీధర్ బెక్కం ప్రశాంత్ ఖదీర్ ఖాన్ పెద్ది వెంకటేష్ సయ్యద్ జావిద్ ఉద్దీన్ వెన్నం రవీందర్ పల్లె మధు వైద శ్రీనివాస్ గొట్టేముక్కుల శ్రీనివాస్ కుక్క మనోజ్ మొలుగూరి సాగర్ సోషల్ మీడియా ఖాదర్ మండల నాయకులు ఎక్స్ ఎంపిటిసి వి శ్రీనివాస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు సలేంద్ర రాములు మండల యూత్ ఉపాధ్యక్షులు ఆర్ ప్రేమ్ సాగర్ అందుగులపల్లి గ్రామ అధ్యక్షులు దామ సదయ్య బీసీ సెల్ గ్రామ అధ్యక్షులు బొడ్డుపల్లి రాజేశం నాయకులు నర్ల అంజయ్య జనగామ సదయ్య లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

## -బె షరతుగా విడుదల చేయాలి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 17**

రైతులపై పెట్టిన అక్రమ కేసులు బే షరతుగా ఎత్తు వేసి విడుదల చేయాలని పురపాలక సంఘ పరిధిలోని 2,3 వార్డ్ జమాల్లపల్లి భారాస పార్టీ అధ్యక్షులు అంబాల గోవర్ధన్, మారగాని సురేష్ గౌడ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత పిలుపుమేరకు మంగళవారం జమాండ్లపల్లి సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం లోని లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారాస పార్టీ నాయకులు శేనిగరపు కుమార్, గాడిపెల్లి శ్రీనివాస్, కర్పూరపు భద్రయ్య, రేసు వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే వారికి న్యాయం చేయండి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 17**

విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని ఆటో యూనియన్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న ఆధ్వర్యంలో చేస్తున్న సమ్మెకు వారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నటువంటి సమగ్ర శిక్ష విద్యకు కచ్చితంగా నిలబెట్టుకుని న్యాయం చేయాలి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో మా పిల్లలు చదువుతున్నారు. ఉపాధ్యాయులుగా వచ్చే వారు సమ్మెలో ఉంటే మా పిల్లల భవిష్యత్తు ఎం కావాలి, ప్రతిరోజు మేము వాళ్ళను స్కూళ్ల దగ్గర మా ఆటోలో ఎక్కించుకొని తీసుకువెళ్లి, తీసుకుని రావడం వల్ల తమకు ఉపాధి దొరికేదని, ఈ సమ్మె వల్ల మాకు ఆటో కియా లేకుండా పోయాయి మా పిల్ల లేక భవిష్యత్తు పాఠాలు లేకపోవడం కారణంగా వారి భవిష్యత్తు ప్రశ్నార్థకముగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన డిమాండును పరిష్కరించి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. సంఘీభావ తెలిపినవారిలో జిల్లాలోని వివిధ ఆటో యూనియన్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# లగచర్ల రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాలు సరికావు



**మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ డిసెంబర్ 17(అక్షరం న్యూస్)**

కొత్త గూడ మండలం లోని లగచర్ల రైతులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాశవీకంగా వ్యవహారిస్తున్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రం లో బిఆర్ఎస్ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేశారు ఈ సందర్భంగా వేణు యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగానికి కాలరాస్తుందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదాని తన అల్లుడి కోసం ఫార్మాసిటి అని ఇండస్ట్రియల్ అంటూ రోజుకో మాట మార్చుతూ గిరిజనుల భూములను భయబ్రాంతులకు గురి చేసి లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు భూములు వదులుకోమని మొత్తుకున్న రైతులను జైల్లో పెట్టారని తెలిపారు. రైతు రాజ్యం అని చెప్పుకునే ప్రభుత్వం రైతులకు బేడీలు వేసిందని ఏద్దేవా చేశారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించిన రేవంత్ ప్రభుత్వానికి లగచర్ల గిరిజన రైతుల ఉసురు తాకుతూందని విమర్శించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వేణు యాదవ్ అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ రైతు బందు సమితి కన్వీనర్ భూక్య సంతోష్ మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ వెంకటేష్. మాజీ సర్పంచ్ బానోత్ కిషన్ సీనియర్ నాయకులు చింత అనిల్ మాలోత్ రావొజీ నాయక్ జిమ్మిడి శ్రీను బానోత్ అశోక్ బాలకొమూరు పెండ్లి సాయిలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభోత్సవానికి ముస్తాబ్ అయిన పేద వితంతువు యొక్క గృహం



**కొడకండ్ల,డిసెంబర్17(అక్షరం న్యూస్):**



కొడకండ్ల మండల కేంద్రంలోని హరిజన వాడ ప్రభుత్వ పాఠశాలకు ఎదురుగా కీర్తిశేషులు అందె పరుశరాములు కుటుంబం గత 30 సంవత్సరాల నుండి ఎండకి ఎండుతూ,వానకు తడుస్తూ శిధిలావస్థలో పూరి గుడిసెలో నివసిస్తూ ఉండటము గమనించిన ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు పెద్దపూడి ప్రసన్న కుమార్ వెంటనే స్పందించి ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ గ్రూప్ లో పోస్ట్ చేయగా దాతలు స్పందించి ఆర్థిక సాయం,వస్తు సాయం,మాట సాయం చేయగా నేటితో ఇల్లు నిర్మాణం పూర్తి అయిందని,డిసెంబర్ 26 వ తారీకున మహాత్మ హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు,మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంట రవీందర్ మరియు మై రెడీమర్ స్కూల్ చైర్మెన్ జాషువా,నవమనిలచే ప్రారంభోత్సవం చేసి గృహప్రవేశం చేయించనున్నారని ఈ గృహ నిర్మాణానికి ఆర్థికరూపేణా,మాట రూపేణా,వస్తు రూపేణా సహకరించిన అందరికి అదే విధంగా మండు టెండల్లో రాత్రనక, పగలనక కష్టపడి పని చేసిన ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ వాలంటీర్ల సేవలను అభినందిస్తూ ఫౌండేషన్ అధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా ఈ ఫౌండేషన్ ద్వారా మరెన్నో కార్యక్రమాలు జరిపించుటకు మండలంలోని అందరి సహాయ సహకారాలు అందించాలని,సంస్థ అధ్యక్షులు తెలియజేశారు.

# డిసెంబర్ 18న ఎస్సీ వర్గీకరణ కమిషన్ వినతుల స్వీకరణ

## ... జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి యం.నాగలైశ్వర్

**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ -17 అక్షరం న్యూస్**



డిసెంబర్ 18న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు ఎస్సీ వర్గీకరణ కమిషన్ వినతుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి యం.నాగలైశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ నందు కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ షమీం అక్బర్ షెడ్యూల్డ్ కులాల ప్రతినిధుల నుండి ఎస్సీ వర్గీకరణ పై వినతులు స్వీకరిస్తారని, ఎస్సీ వర్గీకరణ పై జరిగే బహిరంగ విచారణ కార్యక్రమానికి ఆసక్తిగల ఎస్సై వర్గాల సభ్యులు వచ్చి తమ అభిప్రాయాలు తెలియజేయాలని ఎస్సీ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కొండచిలువ పట్టివేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా)డిసెంబర్ 17 అక్షరం న్యూస్:**

కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం అతిపెద్ద కొండచిలువను పట్టుకున్నారు. కమాన్పూర్ క్రాస్ రోడ్ వద్ద కామెర నరసయ్య ఇంటి వద్ద కొండచిలువ ఉండగా కల్వచర్లకు చెందిన పాములను పట్టే ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ సభ్యుడు కారంగుల శ్రీనివాస్ కు సమాచారం ఇచ్చారు. దీంతో శ్రీనివాస్ కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద చెట్లలో ఉన్న కొండచిలువను పట్టుకొని సంచిలో వేశాడు. అనంతరం అదేంటి రామగిరి ఖి లా ప్రాంతంలో వదిలివేయడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. సుమారు 15 ఫీట్ల పొడవు 15 కిలోల బరువు గల ఈ కొండచిలువను చూసేందుకు ప్రజలు భారీ ఎత్తున భూమికూడారు. ఈ ప్రాంతంలో ఇంత పెద్ద కొండచిలువ కనిపించడం ఇది ప్రథమమని ఈ ప్రాంత వాసులు తెలుపుతున్నారు.

## ఎం.ఎల్.హెచ్.పి సమయపాలన పాటించాలి

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రతిరోజు ఒక గ్రామం సందర్శించి అవసరమైన వైద్య చికిత్స అందించాలి**

**ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ నుంచి ప్రసవం వరకు గర్భిణీ స్త్రీలను ఫాలోఅప్ చేయాలి**

**ఎం.ఎల్.హెచ్.పి పని తీరు పై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-17 అక్షరం న్యూస్**

ఎం.ఎల్.హెచ్.పి సమయపాలన పాటించాలని , వారికి కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో ఎం.ఎల్.హెచ్.పి పని తీరు పై ప్రోగ్రాం అధికారులు, ఎం.ఎల్.హెచ్.పి, వైద్యాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రతి ఎం.ఎల్.హెచ్.పి తన పరిధిలో జరిగే ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, 102 వాహనాల ద్వారా గర్భిణీ స్త్రీల చెక్ అప్ వంటి అంశాలను రివ్యూ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎం.ఎల్.హెచ్.పి లు సమయపాలన పాటించాలని, ఆసుపత్రిలో డ్యూటీ పీరియడ్ లో పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ఔట్ పేషెంట్ల సంఖ్య పెంచాలని అన్నారు. గర్భిణీ మహిళలకు ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ నుంచి ప్రసవం వరకు ఫాలో అప్ చేయాలని, జిల్లాలో నూతనంగా జన్మించిన శిష్యులకు అవసరమైన టీకాలు పూర్తి స్థాయిలో అందెలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లల ఎదుగుదల ఫాలో అప్ చేయాలని అన్నారు. ఎన్.సి.డి సర్వే పకడ్బందీగా నిర్వహిస్తూ అవసరమైన వారికి మందులు కిట్లను అందించాలని కలెక్టర్ తెలిపారు.ఎం.ఎల్.హెచ్.పి ప్రతి రోజు ఒక గ్రామం సందర్శించేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామంలో వైద్యుడు ఏరోజు అందుబాటులో ఉంటారో వారికి తెలిసేలా ఒకరోజు కేటాయించాలని, ఈ విధంగా షెడ్యూల్ రూపొందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఎం.ఎల్.హెచ్.పి లు సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ జిల్లా వైద్యాధికారి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబరు 17:**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మల్లీఖార్జున్ రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్సీలో వైద్య సిబ్బంది పని తీరును రోగులను అడిగి తెలుసు కున్నారు. పిహెచ్సీలో నార్మల్ డెలీవరీ అయిన మహిళను సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై డిఎంహెచ్వి అడిగి తెలుసుకొ ని సంతృప్తి వ్యక్తం చేస్తు సిబ్బందిని అబినందించారు. కార్యక్రమంలో పిహెచ్సీ వైద్యాధికారి కమలహాసన్, సీనియర్ అసిస్టెంట్ వికారుద్దీన్, సూపర్వైజర్ సులోచన, స్టాఫ్ నర్స్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు విధులకు ఆటంక పరచినఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



**రిమాండ్ కు తరలింపు.ఎస్సై బి నరేష్**

**నాగర్ కర్నూల్ /తెలకపల్లి /డిసెంబర్ 17(అక్షరం న్యూస్ )**

డ్యూటీలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ విధులకు ఆటంకపరిచిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాలు ప్రకారంఈనెల 15 న మధ్యాహ్నం మండల కేంద్రంలోని లింగాల రోడ్డులో ఉన్న భారత్ పెట్రోల్ బంక్ వద్ద గొడవ జరుగుతుందని సమాచారం రాగా డ్యూటీలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ రేణయ్య అక్కడ చేరుకొని సర్ది చెప్పే ప్రయత్నం చేయుచుండగా తెలకపల్లి గ్రామానికి చెందిన రజనీకాంత్, కొంగరి జయప్రకాష్, ఇద్దరు కలిసి డ్యూటీలో ఉన్నటువంటి కానిస్టేబుల్ రేనయ్య తో దురుసుగా ప్రవర్తించి విధులకు ఆటంక పరిచినందుకు కానిస్టేబుల్ యొక్క పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి న్యాయమూర్తి ముందు హాజరు పరచగా వారి నిర్ణయం మేరకు ఈ కేసులో ఉన్న ఇద్దరు వ్యక్తులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై బి నరేష్ మంగళవారం తెలిపారు.

## తల్లి, కూతురు అదృశ్యం కేసు నమోదు.- ఎస్సై బి నరేష్

ద



తెలకపల్లి తల్లి కూతురు అదృశ్యంపై కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన జంగం శ్రీను అదే గ్రామానికి చెందిన జంగం మంజుల (23)తో 10 సంవత్సరాల క్రితం వివాహం కాగా వారికి 6 సంవత్సరాల బిందుశ్రీ,అనే కుమార్తె ఉందని ఇరువురు భార్యాభర్తలు సోమవారం కూలి పనికి పోయి తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత మంజుల ఎవరితోనో ఫోన్ మాట్లాడుతూ తన భర్తను చూసి ఫోన్ కట్ చేయగా అట్టి విషయం భర్త శ్రీను అడగగా నీకెందుకని సమాధానం చెప్పినదని ఆ తర్వాత రాత్రి యధావిధిగా భోజనం చేసి ఇరువురు తమ ఇంట్లో నిద్రించగా మంగళవారం ఉదయం శ్రీను నిద్రలేచి చూసేసరికి తన భార్య మంజుల,కూతురు బిందుశ్రీ,లు కనిపించలేదని ఎంత వెతికినా వారి ఆచూకీ దొరకకపోవడంతో మంజుల భర్త శ్రీను మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

## నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 17(అక్షరం న్యూస్):**

నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న కిరాణా షాపులపై టాస్క్ ఫోర్స్, ములుకనూరు పోలీసులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన బివిడి కిరాణం షాపు యజమాని బల్లు రమేష్ కిరాణా షాపులో రూ.42,800, ఇదే గ్రామంలో తిరుమల కిరాణం యజమాని శనిగరపు వేణు షాపులో రూ.33,500 విలువైన పొగాకు ఉత్పత్తులు స్వాధీనం చేసుకున్నారు. వీరిద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముల్కనూర్ ఎస్సై సాయి బాబు తెలిపారు. నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్మిన, సరఫరా చేసిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పొగాకు ఉత్పత్తులను అమ్మిన, సరఫరా చేసిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ఇమ్యూనిటీని పెంచే పుదీనా షర్బత్..!

అధిక వేడికి శరీరంలోని శక్తి ఇట్టే ఆవిరైపె తుంది. దాంతో డీహైడ్రేషన్‌కు గురవుతుంటాం. ఇలా జరగకుండా ఉండడం కోసం చాలామంది జ్యూస్‌లు తాగుతుంటారు. ఈ క్రమంలో శరీరానికి తేమనందించి, వ్యాధినిరోధక శక్తిని పెంచే పుదీనా షర్బత్‌ని ఓసారి ట్రై చేసి చూడండి.

**కావాల్సిన పదార్థాలు**

పుదీనా ఆకులు - ఒక కప్పు,నిమ్మకాయ - ఒకటి (రసం తీసి పక్కన పెట్టుకోవాలి), తేనె - తగినంత (తేనె లేకపోతే పంచదార కూడా వేసుకోవచ్చు.. అది కూడా మితంగానే), వేయించిన జీలకర్ర పొడి - 1/2 టేబుల్ స్పూన్

**తయారీ**

మిక్సీ జార్‌లో పైన పేర్కొన్న పదార్థాలన్నీ వేసి మిక్సీ పట్టుకోవాలి. అవసరమైతే దీనికి నీటిని చేర్చుతూ పలుచటి మిశ్రమంలా చేసుకోవాలి. ఇప్పుడు దీన్ని గాజు గ్లాసుల్లోకి తీసుకొని ఐస్ ముక్కల్ని చేర్చుకుంటే సరి! ఇలా చిటికెలో చల్లటి నిమ్మ-పుదీనా షర్బత్ రడీ అవుతుంది.

**ఆరోగ్య ప్రయోజనాలు**

ఈ షర్బత్‌లో మనం వాడిన నిమ్మ, పుదీనా ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోకి ప్రవేశించిన వైరస్, బ్యాక్టీరియాలతో పోరాడి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇక తేనె రుచికే కాదు..



ఆరోగ్యాన్ని అందించడంలోనూ మిన్నే! ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు బీపీని అదుపు చేయడానికి, గుండె ఆరోగ్యానికి ఎంతో అవసరం. శరీరంలో అనవసర కొవ్వుల్ని తగ్గించి బరువును అదుపులో ఉంచడంలో జీలకర్ర ప్రధాన పాత్ర పోషిస్తుంది. శరీరానికి తేమను అందించే గుణాలు ఈ షర్బత్‌లో విరివిగా ఉంటాయి. తద్వారా ఈ మండుటెండల్లో శరీరం డీహైడ్రేషన్‌కి గురి కాకుండా కాపాడుకోవచ్చు.

## చేపలు అతిగా తినకూడదా!



మా పాపకు చిన్నప్పటి నుంచి సీఫుడ్ అంటే చాలా ఇష్టం. దాంతో ఇంట్లో రోజూ అవే వండుతుంటాం. బయటికి వెళ్లినా వాటినే ఆర్డర్ ఇస్తుంటుంది. ఇటీవల ఒక పుస్తకంలో ఇవి తినకూడదని చదివాను.వీటిల్లో కలిసిన మైక్రోప్లాస్టిక్స్ వల్ల కాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువని రాశారు. ఇది నిజమేనా?

సీఫుడ్ అనే కాదు ఆహారమేదైనా శరీరానికి సరిపడినంతే తీసుకోవాలి. రోజూ ఒకే తరహావి తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వస్తాయి. అదే అలవాటైపోతే మిగతావి వెగటుగా అనిపించొచ్చు. అందుకే ఏదైనా మితంగానే తినాలి. ఇక మైక్రో ప్లాస్టిక్ విషయానికొస్తే మనం తినే ప్రతి దానిలోనూ అది కలిసే ఉంటుంది. బయట తాగే మంచినీళ్ల సీసాలతో సహా ప్రతిదీ కలుషితమే. అలాగని అన్నింటినీ తిరస్కరిస్తూ పోలేం. వీటికి బదులుగా ప్రత్యామ్నాయ ప్రొటీన్ ఫుడ్‌ని తీసుకుంటే ఈ సమస్య నుంచి బయటపడొచ్చు. సీఫుడ్‌లో ఉండే మైక్రో పార్టికల్స్, పాదరసం లాంటివి శరీరానికి తీరని నష్టాన్ని కలిగిస్తాయనడంలో సందేహం లేదు. కానీ అన్ని చేపల్లోనూ అవి ఉండవు. కొన్నింటిలో ఎక్కువ పరిమాణంలో ఉంటాయి. వాటిని మాత్రమే తినకుండా ఉంటే చాలు. ఉదాహరణకు చిన్న చేపలు, పీతలు, నత్తలు, నెత్తళ్లు లాంటి వాటి జీర్ణకోశం శుభ్రం చేయలేం. వాటిని పైపైన కడిగి తినేస్తుంటాం. ఇలాంటివి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల విషపూరిత ఖనిజాలు శరీరంలోకి ఎక్కువగా చేరే ప్రమాదం ఉంటుంది. పెద్ద చేపలను పూర్తిగా కోసి శుభ్రం చేస్తుంటాం కాబట్టి ఇవి తినొచ్చు. పైన చెప్పిన వాటితో పోల్చితే వీటితో సమస్య తక్కువగా ఉంటుంది. దీన్ని సమతుల్యం చేయడానికి రోజులో ఏదో ఒక పూట గింజలు, తృణధాన్యాలు, మాంసకృత్తులు, గుడ్డు లాంటివి తింటే సరి. అంతేకానీ చేపలు తినడాన్ని పూర్తిగా నియంత్రించాల్సిన అవసరం లేదు.

## ఇంటికి 'గాజు' సోయగం!



ఇంటికి అందాన్నివ్వడంలో అలంకరణ వస్తువుల పాత్ర కీలకం! ఈ క్రమంలో గాజు వస్తువుల్ని ఎంచుకుంటుంటారు చాలామంది. అయితే గాజుతో చేసిన అలంకరణ వస్తువులే కాదు..ఇంటిని అందంగా డెకరేట్ చేసుకోవడానికి గాజును వివిధ రకాలుగా ఉపయోగించుకోవచ్చంటున్నారు ఇంటీరియర్ నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం రండి..టేబుల్ టాప్స్‌గా..!సోఫా మధ్యలో టీపాయ్, డైనింగ్ టేబుల్, ల్యాప్‌టాప్ టేబుల్.. వంటివి మన అవసరాలు తీర్చడమే కాదు.. ఇంటికి అందాన్నీ జోడిస్తాయి. అయితే వీటిని గాజుతో అలంకరిస్తే ఆ అందం మరింత రెట్టింపవుతుంది. ఇందుకోసం మన ఇంట్లో ఉన్న టేబుల్ టాప్స్ ఆకృతి, పరిమాణానికి తగ్గట్లుగా టఫెండ్ గ్లాస్‌ను తయారు చేయించుకొని.. ఆయా ఉపరితలాలపై ఫిక్స్ చేయించుకోవాలి. ఈ క్రమంలో పారదర్శక గ్లాస్ నచ్చని వారు.. సోఫా/డైనింగ్ టేబుల్ ఛెయిర్స్ రంగులను పోలి ఉన్న గాజు మెటీరియల్ కూడా మార్కెట్లో దొరుకుతుంది. అదీ కాదంటే వివిధ రకాల ప్రింట్లతో తయారుచేసిన గ్లాస్ మెటీరియల్ కూడా లభ్యమవుతోంది. వీటిలో మీకు నచ్చిన, మీ ఇంట్లో ఫర్నిచర్‌కు నప్పిన గాజును ఎంచుకుంటే ఇంటికి అదనపు హంగుల ద్దచ్చు. ఇక కొత్తగా కొనాలనుకునే వారు పూర్తిగా గాజుతో తయారుచేసిన టీపాయ్/కాఫీ టేబుల్, డైనింగ్ టేబుల్.. వంటివి ఎంచుకొని ఇంటికి పూర్తి మోడ్రన్ లుక్‌ని అందించచ్చు.ఇంట్లో పెద్దగా ఉన్న గదుల్ని విభజించుకోవడం కూడా ప్రస్తుతం ఓ ఇంటీరియర్ ట్రెండే! ఇందుకోసం వివిధ రకాల రెడీమేడ్ రూమ్ డివైడర్స్/రూమ్ పార్టిషన్స్ మార్కెట్లో దొరుకుతున్నాయి. ఈ క్రమంలో చెక్కతో చేసినవి ఎంచుకునే వారే ఎక్కువ! కానీ గాజు పార్టిషన్స్ ఇంటికి సరికొత్త హంగులద్దుతాయంటున్నారు నిపుణులు. కావాలంటే చెక్క ఫ్రేములకు మధ్యలో గ్లాస్ ఫిక్స్ చేయించుకొని ప్రత్యేకంగా తయారుచేయించిన పార్టిషన్స్ ఉపయోగించచ్చు.. ఇలా పారదర్శకంగా ఉంటే నచ్చనివారు.. ప్రింటెడ్, స్టెయిన్‌డ్, ఫ్రోస్టెడ్ తరహాల్లో తయారుచేసిన గాజు మెటీరియల్‌ని ఎంచుకోవచ్చు. ఇవి పారదర్శకంగా ఉండవు సరికదా.. ఇంటిని కలర్‌ఫుల్‌గా మార్చేస్తాయి కూడా!ఇంటీరియర్ డిజైనింగ్‌లో కప్‌బోర్డ్స్ పాత్ర కీలకం! అందుకే కిచెన్ దగ్గర్నుంచి, క్రాకరీ, టీవీ యూనిట్, బెడ్‌రూమ్‌లో అమర్చుకునే కప్‌బోర్డ్స్ దాకా.. విభిన్న మెటీరియల్స్‌తో తయారుచేసిన క్యాబినెట్ డోర్స్ ఎంచుకుంటాం. వీటిలో చాలా వరకు లోపలి వస్తువులు బయటికి కనిపించకుండా ఉన్నవే ఎంపిక చేసుకుంటారు. కానీ పారదర్శకంగా ఉండాలని కోరుకునే వారు గాజు మెటీరియల్‌తో రూపొందించిన క్యాబినెట్స్‌ని ఎంచుకోవడం వల్ల గది అందాన్ని రెట్టింపు చేసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో సగం క్యాబినెట్స్ గాజుతో, మిగతా సగం చెక్క, పారదర్శకంగా లేని ఇతర మెటీరియల్‌తో డిజైన్ చేయించుకుంటే.. చూడ్డానికి లుక్ బాగుంటుంది.. వస్తువులన్నీ బయటికి కనిపించకుండానూ జాగ్రత్తపడచ్చు.'గాజు' మాయాజాలం! కిటికీలకు చాలామంది ఫ్రోస్టెడ్ తరహా గాజు మెటీరియల్‌ను ఎంచుకుంటుంటారు. దీనివల్ల లోపలి వస్తువులు, వ్యక్తులు బయటికి కనిపించకుండా ప్రైవసీని మెయింటెయిన్ చేయచ్చు.. పైగా ఇందులోనూ పువ్వులు, జామెట్రిక్ డిజైన్స్‌తో రూపొందించిన ఫ్రోస్టెడ్ గ్లాస్ కూడా మార్కెట్లో దొరుకుతుంది. అంతేకాదు.. ఇదే విండో గ్లాస్‌తో ఇంటికి అదనపు హంగులద్దాలనుకునే వారు.. కిటికీ లోపలి వైపు రంగురంగుల ప్రింట్స్‌తో కూడిన స్టెయిన్‌డ్ తరహా గ్లాస్‌ను, బయటికి వైపు సాధారణ గ్లాస్‌ను ఎంచుకోవచ్చు.. అయితే ఈ రెండూ వేర్వేరు కాదు.. ఒకే గ్లాస్‌పై లోపలి వైపు ఒక ప్రింట్, బయటి వైపు మరో ప్రింట్ వచ్చేలా రూపొందిస్తారన్నమాట! తద్వారా గది కలర్‌ఫుల్‌గా కనిపించడంతో పాటు.. ప్రైవసీనీ కొనసాగించచ్చు.

# కాంగ్రెస్ ప్రభుత్వం గౌడ్ లకు ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయాలి

- ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం గడిచినా గౌడలకు చేసిందేమిలేదు
- గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్



కొడకండ్ల,డిసెంబర్17(అక్షరం న్యూస్):

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో గౌడులకు ప్రకటించిన మేనిఫెస్టోను వెంటనే అమలు చేయాలని నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న గౌడులకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎలికట్టె విజయ్ కుమార్ గౌడ్ అన్నారు.మంగళ వారం రోజున మండల కేంద్రంలోని గౌడ కమ్యూనిటీ భవనంలో కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్మెట శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో 40 లక్షల మంది గౌడ కుటుంబాలు ఉంటే 10 లక్షల కుటుంబాలు గౌడ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.అందులో కేవలం 2,18,000 మందికి మాత్రమే ఐడి కార్డులు జారీ చేశారని మిగతా సభ్యులకు సైతం ఐడి కార్డులు వెంటనే జారీ చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి కాటమయ్య రక్షణ కిట్లు 2,18,000 మంది కార్మికులు ఉండగా కేవలం 10,000 మంది కార్మికులకు మాత్రమే కాటమయ్య రక్షణ కిట్లు అందజేశారని మిగతా వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.గౌడ కల్లు గీత వృత్తి దారులకు 1000 కోట్ల బడ్జెట్ ఈ అసెంబ్లీలోనే కేటాయించాలని అన్నారు.జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని అన్నారు.కల్లూరు ప్రమాదాలకు గురై మరణించినా,శాశ్వత అంగవైకల్యం కలిగిన 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా వెంటనే విడుదల చేయాలని అన్నారు. మద్యం షాపులలో 25 శాతం రిజర్వేషన్ గౌడ సొసైటీలకు ఇవ్వాలని అన్నారు.హైదరాబాద్ నిరాకేఫ్ భవనాన్ని టూరిజం శాఖ నుండి గీత కార్పొరేషన్కు మార్చాలని అన్నారు.గౌడ కార్మికులకు ఉచితంగా ఎలక్ట్రిక్ బైకులు గీత కార్పొరేషన్ నుంచి అందజేయాలని అన్నారు.తాటి, ఈత గిరక పొట్టి తాళ్లు పెంచు కోవడానికి 560 జీవో ప్రకారం 10 ఎకరాల భూమిని ప్రతి సొసైటీకి కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో కళ్యాణ మండపాలు నిర్మించి గౌడ సొసైటీలకు ఇవ్వాలని అన్నారు. గీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్,జిల్లా అధ్యక్షులు తాళ్ల సోమనారాయణ గౌడ్,రాష్ట్ర కార్యదర్శులు కమ్మగాని పరమేశ్వర్ గౌడ్,గిరగాని సమ్మయ్య గౌడ్,పట్టపురు సదయ్య గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు పులి ప్రభాకర్ గౌడ్, కొడకండ్ల సొసైటీ అధ్యక్షులు దేశ గాని శ్రీశైలం గౌడ్,కమిటీ కొడకండ్ల మండల అధ్యక్షుడు దండంపెల్లి సోమయ్య గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల సైదులు గౌడ్, పాలకుర్తి మండల కమిటీ అధ్యక్షుడు పొడిశెట్టి వెంకన్న గౌడ్, ప్రధాన కార్యదర్శి బాలగని యాకయ్య గౌడ్,ప్రచార కార్యదర్శి కోలశేఖర్ గౌడ్,సీనియర్ జర్నలిస్టు బాలినే వెంకటేష్ గౌడ్,గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడిసెట్టి వెంకన్న గౌడ్, ఎఫ్ఎస్సిఎస్ డైరెక్టర్ తండ రమేష్ గౌడ్,మండల కమిటీ సభ్యులు, రామవరం సొసైటీ అధ్యక్షుడు బొమ్మగాని వెంకన్న గౌడ్,రంగా పురం సంఘం అధ్యక్షులు,కమిటీ సభ్యులు,సొసైటీల కార్యదర్శులు ఉపాధ్యక్షులు,ఏడు నూతల గౌడ కమిటీ సభ్యులు,వివిధ గ్రామాల సొసైటీ డైరెక్టర్లు సభ్యులు పాల్గొన్నారు.

## పద్మశాలీ సంఘం రాష్ట్ర మీడియా కార్యదర్శిగా కృష్ణమూర్తి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)డిసెంబరు 17: పద్మశాలీ సంఘం రాష్ట్ర మీడియా కార్యదర్శిగా జనగామ జిల్లా రఘునాథపల్లి మ%శీ%డల కేంద్రానికి చెందిన చింతకింది కృష్ణమూర్తిని నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లపాటి రాజ్ కుమార్ మంగళవారం హైదరాబాద్ లో నియమాక పత్రాన్ని అందజేశారు. హైదరాబాద్ లో జరిగిన పద్మశాలీ సంఘం రాష్ట్ర కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమంలోనే కృష్ణమూర్తి నియమాక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా చింతకింది కృష్ణమూర్తి మాట్లాడుతూ తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండ పద్మశాలీలు అన్ని రంగాలలో రాణించడానికి, సంఘంను రాష్ట్ర వ్యాప్తంగా మరింత బలోపేతం చేయడానికి అందరికి అందుబాటులో ఉంటూ అంకిత భావంతో పని చేస్తానని అన్నారు. నియమాకానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

**రూ.20 వేల నగదు, కారు స్వాధీనం**




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబరు 17: మండలంలోని ఫతేషాపురం గ్రామ శివారులో చౌడారం వెళ్లే రోడ్డు పక్కన ఉన్న తోకల వెంకటరెడ్డి కోళ్ల ఫారం పక్కన పేకాట ఆడుతున్న ఇద్దరిని సోమవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ డి. నరేష్ కథనం ప్రకారం పతేషాపురం శివారులో ఆరుగురు పేకాట ఆడుతుండగా పోలీసులు దాడి చేయగా నలుగురు పరారయ్యారు. ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకుని వారి నుండి ఎర్టిగా కారు, రూ.20 వేల నగదు, మూడు సెల్ ఫోన్లు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేమిడి సుధాకర్, కత్తెరశాల దయాకర్, నోముల నర్సింహులు, నీల శ్రీనివాస్, బల్విందర్ సింగ్. మహిపాల్ అనే ఆరుగురు పేకాట ఆడుతుండగా పోలీసులు దాడి చేయడంతో నలుగురు పరారయ్యారు. కేమిడి సుధాకర్తో పాటు కత్తెరశాల దయాకర్ను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. పేకాట ఆడుతున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ డి.నరేష్ తెలిపారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం..



ఖమ్మం/ వైరా డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో నివాసం ఉంటున్న చిట్యాల పుల్లయ్య మంగళవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు ఆయన నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో వారు అంగీకరించారు దీంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్రనిధి వైద్యులు కోటేశ్వరరావు నేత్రాలను సేకరించారు నేత్రదానంకు అంగీకరించిన కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు. ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నేత్రదానం చేయాలని ఒక నేత్రదానం ఇద్దరి నుండి నలుగురు అందులకు కంటి చూపు ప్రసాదిస్తుందని మరణానంతరం 6 నుండి 8 గంటల్లోగా నేత్రదానం చెయ్యాలని నేత్రదానం అనగా నల్లటి కను గుడ్డుపై ఉండే పల్చటి పొరను దానం చేయటం మాత్రమే అన్నారు కనుగుడ్డును పూర్తిగా తీయరని తెలిపారు. చిట్యాల పుల్లయ్య నేత్రాలను నేత్ర నిధికి దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం ఆకస్మికంగా మృతి చెందిన చిట్యాల పుల్లయ్య కుటుంబ సభ్యులను డాక్టర్ కాపా మురళీకృష్ణ శ్యాం బాబు పరామర్శించారు. పుల్లయ్య పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి హాస్పటల్ నిర్వాహకులు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు స్థానికులు దార్న రాజశేఖర్ కట్టా నరసింహారావు సాయిబాబా మందిరం కోశాధికారి లగడపాటి బోస్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవన నిర్మాణానికి స్థలం దానం.



ములుగు/నూగూరు వెంకటాపురం/ డిసెంబర్ 17/అక్షరం న్యూస్:– మండలంలోని వి ఆర్ కె గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి స్థలం ప్రధాన సమస్యగా మారడంతో మంగళ వారం వి ఆర్ కె పురం గ్రామంలో స్థల సేకరణ కొరకు అధికారులు గ్రామసభ నిర్వహించారు.అదే గ్రామానికి చెందిన నిమ్మల కొండలరావు అనే రైతు భవన నిర్మా ణానికి భూమిని విరాళంగా ఇవ్వడానికి ముందుకు వచ్చారు.స్వర్గీయ తన తల్లిదండ్రుల పేరున తన పట్టా భూమిలో నుండి ఐదు సెంట్ల భూమిని భవన నిర్మాణానికి దానంగా ఇస్తు న్నట్లు గ్రామసభలో ప్రకటించారు.భవన నిర్మాణా నికి భూమి ఇస్తున్న ప్రదేశానికి తీసుకువెళ్లి రెండు గుంటల భూమిని అధికారులకు చూపించి సంబంధిత పత్రాలపై సంతకాలు చేసి అధికా రులకు అందజేశారు.గ్రామస్తులు కొండలరావును శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియ జేశారు.డిప్యూటీ తహసీల్దార్ మహేందర్,పంచా యతీ కార్యదర్శి రాజేందర్, సిపిఐ జిల్లా కార్య దర్శి తోట మల్లికార్జునరావు,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి దర్రి దామోదర్, మాజీ సర్పంచ్ పూనెం శ్రీదేవి,కాంగ్రెస్ నాయ కులు జల్లిగంపల కళాధర్,రంగయ్య నాయుడు, మాజీ ఉపసర్పంచ్ శివరాణి ఆదినారాయణ రవి వెంకటేశ్వర్లు,రాము మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఖమ్మంలో...

- కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పై నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు...
- రైతన్నలపై కక్ష సాధింపులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మారాలంటూ...
- అన్యాయమవుతున్న గిరిజన రైతులకు న్యాయం జరగాలంటూ...
- జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత...
- లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి సంకెళ్లు వేయటం సిగ్గుచేటు అంటూ నినాదాలు...



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మరియు ముఖ్య నాయకులు..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం వహిస్తున్న మొండివైఖరిని తీవ్రంగా ఖండిస్తూ : లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలను తీవ్రంగా ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. రైతులపై కక్ష వైఖరి అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మార్చుకోకపోతే తీవ్ర స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ గిరిజన రైతుల పక్షాన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దాదే అమృత, మక్బుల్, పల్లా రోస్ లీనా ,దండా జ్యోతి అయ్యప్ప రెడ్డి, బుర్రి వెంకట్,మాటేటి నాగేశ్వరావు ,కన్నం ప్రసన్న, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, తెలంగాణ ఉద్యమకారులు బొమ్మెర రామ్మూర్తి, రఘునాథపాలెం మండల అధ్యక్షుడు వీరు నాయక్, గుత్తా రవి బిచ్చల,తిరుమలరావు, దోకుపర్తి సుబ్బారావు, మేకల సుగుణ రావు,మహిళా నాయకురాలు కొల్లు పద్మ,

పల్లా రాజశేఖర్ ,పగడాల నరేందర్ , ఎస్ టి సెల్ నగర అధ్యక్షుడు సురేష్ ,మాజీ కౌన్సిలర్ వంగాల వెంకట్ ,మైనారిటీ నగర అధ్యక్షుడు శంషుద్దీన్, షకీన,పార్టీ నాయకులు చేతి క్రిష్ణ, దానయ్య , అబ్బాస్, బులుసు మురళీకృష్ణ, బోజెడ్ల రాంమోహన్ ,నిరోష,పార ఉదయ్ ,కిషన్ నాయక్ ,వీరేందర్, సద్దాం షేక్, బురాన్ ,ఉస్మాన్, నెమలి కిషోర్, ఆరెంపుల వీరభద్రం , మలుసూర్ ,నారమళ్ళ వెంకన్న ,పాషా, ఫ్రాన్సిస్, వెంకట్, సూత్రాల శ్రీను ,దరిపెల్లి శ్రీను, సిహెచ్, ఉదయ్, లింగరాజు ,కిట్టు ,కోటి ,తిరుమల్ ,వెంకట్ ,

సైదా హుస్సేన్ , కుమ్మరి వెంకటేశ్వర్లు ,ఇమాస , నగేష్ , శైలేజా,మాదవి ,ఆస్మా ,నాగరాజు ,అనీల్, షెరీఫ్,వీరేశం గౌడ్ ,ఫక్రుద్దీన్, నాగరాజు, ఖాదర్, చింతపల్లి వెంకన్న ,తదితరులు పాల్గొన్నారు.

# సహారా ఖాతాదారులు ఆందోళన చెందవద్దు

- సహారా సెబి కేసు దాదాపు కొలిక్కి వచ్చింది
- సహారా హనుమకొండ రీజనల్ మేనేజర్ హరి ప్రసాద్



హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 17(అక్షరం న్యూస్): సహారా సెబి కేసు దాదాపు కొలిక్కి వచ్చిందని, సహారా ఖాతాదారులు తమ డబ్బుల కోసం ఆందోళన చెందవద్దని సహారా ఇండియా పరివార్ హనుమకొండ రీజనల్ మేనేజర్ హరిప్రసాద్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని సహారా కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2023 మార్చి 31 లోపు మెచ్యూరిటీ పూర్తయిన ఖాతాల క్లైమ్ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సి ఆర్ సి ఎస్ పోర్టల్ లో వారి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో సహారా ఖాతాదారులకు రూ.24 వేల కోట్లలో, రూ.5 వేల కోట్లు సి ఆర్ సి ఎస్ కు బదిలీ చేసినట్లు తెలిపారు.దశలవారీగా సహారా ఖాతాదారుల డబ్బులు చెల్లించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. సహారా సంస్థ గూర్చి చెడు ప్రచారం చేసే వ్యక్తుల మాటలను నమ్మి ఖాతాదారులు ఆందోళన చెందవద్దని సూచించారు. సహారా ఖాతాదారులకు తాము ఎప్పుడు అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహారా ఇండియా పరివార్ కరీంనగర్ రీజనల్ మేనేజర్ వెంకట్, ముల్కనూర్ బ్రాంచ్ మేనేజర్ కుమార్, సహారా ఏజెంట్లు, పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..

- ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కుల పంపిణీ..
- తిరుమలాయపాలెం మండలంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 చెక్కుల పంపిణీ..
- చెక్కులను అందచేసిన క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చెక్కులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి లబ్దిదారులకు అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 చెక్కులను పంపిణీ చేశారు. మొత్తంగా 89మంది లబ్దిదారులకు రూ. 29,32,500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ మంగీలాల్ , ఒకటవ డివిజన్ కార్పొరేటర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెన్షనర్ల దినోత్సవం...

పెన్షనర్లకు సముచిత స్థానం ఉండాలి...
జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్.




ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

ఖమ్మం : జాతీయ పెన్షనర్ల దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన పెన్షనర్స్ డే ను ఘనంగా నిర్వహించారు . ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలో పెన్షనర్లకు సముచిత స్థానం ఉండాలి అని వారు అందించిన సేవలను స్ఫూర్తిని అధికారులుగా మేము గుర్తిరిగి సమర్థవంతంగా పనిచేయుటకు వారి అనుభవం మరువజాలమని అన్నారు . రిటైర్డ్ ఉద్యోగులు వివిధ రంగాలలో వారు అందించిన సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని అన్నారు . పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను జాప్యం లేకుండా పరిష్కారం చేస్తామని అన్నారు . వారి సూచనలను , సలహాలను తీసుకుంటామని వారి ఆరోగ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటామని మీరు ఇచ్చే సూచనలు సలహాలు తప్పక అమలు చేస్తామని తెలిపారు . ఈ సందర్భంగా జిల్లాలోని సీనియర్ మోస్ట్ పెన్షనర్లను సన్మానించారు . ఈ సన్మానంలో సత్తుపల్లి , పెనుబల్లి , కల్లూరు , వైరా , తల్లాడ , ఏన్కూరు , మధిర , నేలకొండపల్లి , కూసుమంచి , ఖమ్మం నగరంలోని 30 మంది పెన్షనర్లను సన్మానించారు . రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా ఉద్యోగ విరమణ చేసి పది నెలలు అయినా వారికి రావలసిన గ్రాట్యూటీ కమ్యూనికేషన్ లీవెన్ క్యాష్మెంట్ జిపిఎఫ్ తదితర ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ పెనిషనర్లను తీవ్ర ఆవేదనలకు గురి చేస్తున్నదని అన్నారు . నేడు పెన్షనర్స్ డే అందుకు ముఖ్య కారణం రిటైర్డ్ ఉద్యోగి నకార కేంద్ర ప్రభుత్వంలో పెన్షన్ వివక్షనకు గురై సుప్రీంకోర్టు ద్వారా పెన్షన్ హక్కుగా సాధించిన దినానికి గుర్తుగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17 పెన్షనర్స్ డే గా పెన్షనర్ల హక్కుల పరిరక్షణ దినంగా నిర్వహిస్తున్నామని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రజలకు అనేక రాయితీలు కల్పిస్తామని ఎన్నికల వాగ్దానం చేసి వాటిని అమలు చేయకుండా జాప్యం చేస్తూ ఉద్యోగ పెన్షనర్లను తీవ్ర వేదనలకు గురి చేస్తున్నారని అన్నారు . పెన్షనర్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని రెండు లక్షల పెన్షనర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆందోళనకు సిద్ధమవుతుందని ఈ ఆందోళనలో పెన్షనర్స్ మిత్రులంతా పాల్గొనాలని తెలిపారు . కరువు బత్యం పేరు రివిజన్ కమిటీ ప్రయోజనాలు కల్పించకుండా ఉద్యోగ విరమణ చెందిన నాడే అన్ని ప్రయోజనాలు కల్పిస్తామని తెలిపి నేడు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్న తీరుపట్ల పెన్షనర్లు తీవ్ర ఆవేదనతో ఉన్నారని అన్నారు . ఈ సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ప్రయోజనాలు కల్పించకపోగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ పెన్షనర్లకు ఇబ్బందులు కలిగే చర్యలను చేయటం దురదృష్టకరమని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అదే రకంగా రిటైర్డ్ ఉద్యోగులకు ఆరోగ్య కార్డులను అందించి ఆ సేవలను కార్పొరేట్ దవాఖానాలలో అమలు అయ్యే విధంగా చూడాలని కోరారు . జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ ఎస్ వి ఎస్ నర్సింహం మాట్లాడుతూ పెన్షనర్ల ప్రయోజనాలు ఎటువంటి జాప్యం లేకుండా ప్రతి నెల మొదటి తారీకునే పెన్షన్లు విడుదల చేస్తున్నామని వారికి రావలసిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిన వెంటనే వాటి విడుదలకు చర్యలు తీసుకుంటామని పెన్షనర్లకు అండగా ఉంటామని తెలిపారు . సబ్ ట్రెజరీ అధికారి మోదుగు వేలాద్రి , సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్ , జిల్లా ఆరోగ్య అధికారి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు . రిటైర్డ్ ఉద్యోగ సంఘ జిల్లా నాయకులు తాళ్లూరి వేణు , టి.జనార్దన్ , సాంబశివరావు , దుర్గాదేవి , రఘుపతి రెడ్డి , కాజా ముయుద్దీన్ , ఎస్.పూర్ణచంద్రరావు , సి.బాబురావు , టి.జగన్మోహన్రావు , ఎం.సత్యనారాయణ , ఎన్.కృష్ణమోహన్ , వి.బాబురావు , ఆర్.వెంకటనారాయణ , రమేష్ , రాధాకృష్ణ , హనుమంతరావు , కృష్ణమూర్తి , ఆదినారాయణ , బసవరావు , బాబురావు , ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు . కూతురు కృష్ణమూర్తి , గణపతి రాజు , సత్యానందం తదితరులు పాడిన పాటలు సభికులను ఆనందింప చేశారు . సన్మాన అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా ట్రెజరీ అధికారులను సన్మానించారు . ఈ సదస్సులు జిల్లాలోని 1000 మంది పెన్షనర్లు పాల్గొన్నారు .

# ఘనముగా పాస్టర్స్ ఫ్యామిలీ సెమీ క్రిస్మస్ వేడుకలు..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా సత్తుపల్లి లో పాస్టర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్యామిలీ సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనముగా జరిగాయి.మంగళవారం సత్తుపల్లి లో ద్వారకాపురి కాలనీ 1లో ఉన్న ఎల్ బెతెల్ రివైవల్ చర్చ్ నందు ఫ్యాట్ అధ్యక్షులు నిరీక్షన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాస్టర్స్ ఫ్యామిలీ సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి ఎనోష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేకమైన కీర్తనలతో, ప్రార్థనలతో క్రీస్తు ప్రభువుని ఆరాధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను ఆయన భుజముమీద రాజ్యభారముండును ఆయన ఆశ్చర్యకరుడు ఆయన ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు, ఆయన నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడినది అని తెలిపారు.నశించినదానిని వెదకి రక్షించుటకు, శాంతి, సమాధానం, ప్రేమ,నెమ్మదిని ప్రజలందరికీ కలుగజేయాలని ఆయన జన్మించాడని అన్నారు. క్రీస్తు ప్రభు జనన విధమును ఆయన వచ్చిన ప్రాముఖ్యతను,

క్రిస్మస్ దైవసందేశం ను తెలియజేశారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రుబెన్, ప్రేమ్ రాజు, అరుణ్, సుందర్ రావు, ఎఐసిసి జిల్లా నాయకులు కొత్తపల్లి మేషక్,మండల అధ్యక్షులు ఎబినేజర్,ఓనేసిం, సేవకులు పాల్గొన్నారు.

# లక్ష్మీ భవాని దుస్థితికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం..

- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

ఖమ్మంలో బీసీ గురుకుల పాఠశాల విద్యార్థిని లక్ష్మీ భవాని ఎలుకల దాడికి గురై, సరైన వైద్యం అందక, కాలు, చేయి చచ్చుబడిపోవడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఆరోపించారు.

లక్ష్మీ భవాని ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఢిల్లీ నుంచి ఘటన గురించి తెలుసుకుని, విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి పై వాకబు చేశారు. ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత విద్యార్థిని హైదరాబాద్ కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఏడాది కాలంగా సంక్షేమ హాస్టళ్లలో సరైన సౌకర్యాలు, మంచి ఆహారం అందక విద్యార్థులు తరచూ అనారోగ్యాల బారిన పడటం.. ఆస్పత్రుల పాలవుతున్నా ప్రభుత్వంలో చలనం రావడం లేదని విమర్శించారు. హాస్టళ్లలో వసతుల గురించి ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ప్రశ్నిస్తే.. ప్రభుత్వం ప్రతిష్టకు పోయి నిరుపేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి.. సంక్షేమ హాస్టళ్లలో సరైన మౌళిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన ఆహారం అందించాలని ఎంపీ రవిచంద్ర కోరారు.

# బీసీ గురుకుల విద్యార్థిని లక్ష్మీ భవాని కీర్తిని పరామర్శించన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

ఎలుకల దాడికి గురై ఖమ్మం మమత ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బీసీ గురుకుల విద్యార్థిని లక్ష్మీ భవాని కీర్తిని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పరామర్శించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి పై ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని తల్లి , ఇతర కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఎలుక కొరుకుడు , హాస్టల్లో సౌకర్యాల లేమి, విద్యార్దిని కి పదేపదే ఇంజెక్షన్లు వేయడం పై కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ ను కోరారు.

ఊ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ. సంక్షేమ హాస్టళ్లలో జరుగుతున్న దారుణాలను తప్పుపట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాలతో తాము హాస్టల్ బాట పడితే... దిగివచ్చిన ప్రభుత్వం ఆర్భాటంగా కొత్త మెనూ లాంచ్ చేసినట్లు హడావిడి చేసిందని విమర్శించారు. మంత్రులు ముఖ్యమంత్రి విద్యార్థులతో కలిసి భోజనం చేసినట్లు చెబుతున్నారని... ఎవరికోసం భోజనం చేశారు...? ఆర్భాటం తప్ప మౌలిక వసతుల్లో ఏం మార్పు వచ్చిందని సండ్ర ప్రశ్నించారు. రఘునాధపాలెం (దానవాయిగుడెం) బీసీ గురుకులంలో ఒకే విద్యార్థిని 15 సార్లు ఎలుక కొరికిందని ,11 సార్లు పైగా ఒకే విద్యార్థిని ఎలుక కరుస్తుందంటే అధికారులు, టీచర్ల నిర్లక్ష్యం ఎంతుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. సరైన అవగాహన లేకుండా 15 సార్లు వాక్సినేషన్ వేశారని విద్యార్థులు చెబుతుందని డాక్టర్ సలహా లేకుండా సరైన వైద్యం అందించకుండా వ్యాక్సినేషన్ ఎలా వేస్తారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆహారం బాగోలేక పాముకాట్లతో దాదాపు 40 మంది విద్యార్థులు చనిపోయారని ఆయన గుర్తు చేశారు. నిరుపేద విద్యార్థులు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఆర్భాటాలకు ఖర్చు చేస్తుంది తప్ప సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు, బిల్డింగు, ఇతర మౌలిక సౌకర్యాలను కల్పించడంలో దృష్టి పెట్టడం లేదని సండ్ర వెంకట విమర్శించారు . ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న గురుకుల హాస్టల్ లోనే పరిస్థితి ఇలా ఉందంటే మిగతా చోట్ల ,రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి పరిస్థితి ఉందో అర్థం చేసుకోవచ్చని సండ్రా మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణం స్పందించి విద్యార్థులు ఎలుకలు, పురుగులు, కుక్కలు ,కోతుల బారిన పడకుండా సంరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సండ్ర వెంకట వీరయ్య వెంట బీఆర్ఎస్ ఖమ్మం టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ నేతలు బొమ్మెర రామ్మూర్తి, వుబ్బలపల్లి నిరోషా తదితరులు పాల్గొన్నారు..

# ముస్లింల కబరస్థాన్ లో మొక్కలు నాటిన అధికారులు ..



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 17( అక్షరంన్యూస్)

తల్లాడ మేజర్ పంచాయతీలోని ముస్లింల కబరస్తాన్ (స్మశానవాటికలో) మంగళవారం మండల అధికారులు మొక్కలు నాటారు. పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా స్మశాన వాటిక చుట్టూ వివిధ రకాల మొక్కలను నాటారు. గ్రామ సభలో ముస్లింల నాయబ్ సదర్ షేక్ మెహరాజ్ కబరస్థాన్ లో మొక్కలు నాటాలని వినతిపత్రం అందించారు. ఈ మేరకు అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్ర మౌళి, ఎంపీవో శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ వెంచర్లో కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి ..





ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)
తల్లాడ : కరెంటు షాక్ తో వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం తల్లాడ లో జరిగింది. పోలీసులు, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పల్నాడు జిల్లా, బుచ్చి పాపన్నపాలెం గ్రామానికి చెందిన అలుగుల వెంకటేశ్వర్లు (35) కుటుంబ సభ్యులతో పాటు మరి కొంతమంది కుటుంబాలు కలిసి గత మూడు నెలల క్రితం కొత్తగూడెం రోడ్డులో గల సప్తగిరి వెంచర్ లో ఉంటూ సిమెంట్ కాంక్రీట్ పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం ప్రధాన రహదారి వెంట సైడ్ డ్రైనేజీ నిర్మించేందుకు కాంక్రీట్ మిషన్ (ఎజాక్సర్)తో సిమెంట్, కంకర, ఇసుక మిశ్రమం సైడ్ బాక్సుల్లో పోసే క్రమంలో మిషన్ కు 11 కె.వి విద్యుత్ తీగల తగలడంతో మిషన్ ను పట్టుకున్న వెంకటేశ్వర్లు విద్యుత్ షాక్ కు గురయ్యాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతన్ని తల్లాడ పీహెచ్ సీ తరలించగా డాక్టర్ పరిశీలించి ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించాలని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు



108 వాహనంలో ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ తరలించగా వెంకటేశ్వర్లు అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తల్లాడ ఎస్సై బి కొండలరావు తెలిపారు. కాగా తన కొడుకు మృతికి సప్తగిరి వెంచర్ నిర్వాహకులే కారణమని విద్యుత్ తీగలతో ప్రమాదం ఉందని చెప్పిన పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని మృతుడు తండ్రి అలుగుల వెంకటస్వామి తెలిపారు.

# నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్...




ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)
నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, %ణజ% షీట్, సస్పెక్ట్ షీట్లు, %చీదీఔ% అమలు, %జజజ% పిటిషన్లు పెండింగ్ ఆంశాలను పరిశీలించారు.ఇటీవల వృద్ధ దంపతులను పధకం ప్రకారం హత్య చేసిన నిందుతులను పట్టుకునేందుకు కేసును చాలెంజ్ గా తీసుకొని చెధించిన నేలకొండపల్లి పోలీస్ సిబ్బందికి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పకడ్బంది ప్రణాళికతో అందుబాటులో వున్న సాంకేతికన వినియోగించి కీలకమైన హత్య కేసును అనతికాలంలోనే చేధించారని కొనియాడారు. అదేవిధంగా సరిహద్దుల నుండి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు, రెగ్యులర్ రోల్ కాల్ విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను



కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి , సిఐలు సంజీవ్, మురళి , తిరుపతి రెడ్డి, రాజు ఎస్సైలు పాల్గొన్నారు.

# 1262,1271 రకం ధాన్యం పై మిల్లర్లు అభ్యంతరాలు తొలిగించి కొనుగోలు వేగవంతం చేయాలి...

- వైరా ఆయకట్టు పరిధిలో జనవరి చివరివరకు కొనుగోలు కేంద్రాలు కొనసాగించాలి ...
- కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు పరిష్కారం చేయాలి..
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలోఅదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి రైతులు వినతి..

ఖమ్మం/ వైరా డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)
వైరా:- ప్రభుత్వం ప్రకటించిన 1262,1271 సన్న రకాల ధాన్యం కొనుగోలులో మిల్లర్లు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు తొలిగించి కొనుగోలు వేగవంతం చేయాలని కొనుగోలు కేంద్రాల్లో ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని, వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో కొనుగోలు కేంద్రాలు జనవరి చివరి వరకు కొనసాగించాలి అని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి వైరా రైతులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు అదనపు
కలెక్టర్ శ్రీనివాస రెడ్డి దృష్టి కి తీసుకువచ్చారు,



1262,1271 రకాల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కటాలు వేసిన వారం,పది రోజులు అవుతున్నా ధాన్యం బస్తాలు మిల్లులకు తరలించడం లేదు అని,గన్నీ సంచులు అవసరమైన మేరకు అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అరబెట్టుటకు స్థలం లేక రైతులు మరోచోట ధాన్యం ఆరబోసిన అక్కడ కూడా కటాలు వేసి రైతులపై భారం పడకుండా చూడాల్సిన అవసరం ఉంది అన్నారు.వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో వరి నాట్లు అలస్యం కావడం తోపాటు ఎక్కువ మంది రైతులు ఇతర ధాన్యం రకాల కంటే ఇరవై రోజుల అదనం కాలం పంట వచ్చే 1262 రకం సాగు చేశారు అని జనవరి చివరి వరకు కొనుగోలు కేంద్రాలు కొనసాగించాలి అని వివరించారు.

1262,1271 ధాన్యం సన్న రకాల క్రింద కొనుగోలు చేస్తాంలి
అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి హామీలి
1262,1271 ధాన్యం సన్న రకాల క్రింద కొనుగోలు చేస్తాం అని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి రైతుసంఘం బృందం కు, రైతులకు హామీ ఇచ్చారు, కొనుగోలు కేంద్రాల్లో వసతులు లేకపోవడంతో మరో చోట ఆరబోసిన ధాన్యం కూడా అక్కడే కటాలు వేస్తామని, వైరా ఆయకట్టు పరిధిలో కొనుగోలు కేంద్రాలు జనవరి చివరి వరకు కొనసాగించేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్, ఎస్ కె మీరా, వైరా పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివాసరావు, గోపవరం సోసైటి డెరైక్టర్ సంక్రాంతి నర్సయ్య,గరికపాడు సోసైటి డెరైక్టర్ బాణాల కృష్ణమాచారి,కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యనమద్ది రామకృష్ణ, బోడేపూడి వీరభద్రం, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి..

**టి యు సి ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు**



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)
,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 26 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులు గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతూ అనునిత్యం గ్రామ శుభ్రత కోసం కృషి చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల యొక్క వేతనాలు సరిపోవటం లేదని ప్రభుత్వం ఇచ్చే 8500 తో కుటుంబాలను నిలబెట్టుకునే పరిస్థితి లేకుండా పోయిందని తమ వేతనాలను పెంచాలని డిమాండ్ గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీనిర్వహిస్తుంటే పాలకవర్గాలు ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుచివేతకు కుట్ర పన్నిందని అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్తున్న గ్రామపంచాయతీ కార్మికులను జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో నిర్బంధించడం దుర్మార్గమైన చర్యని టి యు సి ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు డి శ్రీనివాసరావు ఆరోపించారు.గత టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో గ్రామపంచాయతీ కార్మికులకు పని భద్రత కల్పించలేకపోయింది కనీస వేతనాలు పెంచలేకపోయింది టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గ్రామపంచాయతీ కార్మికులు రెండు సందర్భాల్లో 40 రోజులు పాటు సమ్మె నిర్వహించి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు ఆలోచించాలని డిమాండ్ చేస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం వెయ్యి రూపాయలు వేతనాలు పెంచింది ఈ సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాల వద్దకు నాయకులు వెళ్లి మీ సమస్యలను పరిష్కరిస్తాం మేము అధికారంలోకి వస్తే మీ వేతనాలను మీ ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తామని అనేక సందర్భాల్లో వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ పెద్దలందరూ ఈరోజు గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల గురించి గానీ వారి యొక్క పని భద్రత గాని పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందని వారు ఆరోపించారు సంవత్సరాల తరబడి పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు ప్రమోషన్ లేక ఉద్యోగ భద్రత లేక సర్పంచుల వేధింపులు అధికారుల వేధింపులు తట్టుకోలేక కొంతమంది కార్మికులు ఈ వేతనాలకు మేము పనిచేయమని విరమించుకున్న సందర్భాలు చాలా ఉన్నాయని వారు తెలిపారు కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం 26 వేల రూపాయలు చెల్లించాలని దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు 2019లో వచ్చిన అప్పటినుంచి ఇప్పటివరకు ప్రభుత్వాలు కానీ అధికారులు కానీ దాన్ని అమలు చేయడంలో విఫలమయ్యారని వారు ఆరోపించారు తక్షణమే గ్రామపంచాయతీ కార్మికుల యొక్క సమస్యలను పరిష్కరించి వారి వేతనాలు పెండింగ్లో ఉన్న వేతనాలను వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని అక్రమంగా నిర్బంధించిన అరెస్టులు చేసిన గ్రామపంచాయతీ కార్మికులను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



కొడకండ్ల,డిసెంబర్17(అక్షరం న్యూస్):
కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన దౌపాటి యాదమ్మ,దౌపాటి కొండయ్య, మరియు మల్లబోయిన అనిల్ కుటుంబాలను మంగళవారం రోజున మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించారు. రామవరం గ్రామంలో వివిధ కారణాలతో మృతిచెందిన మచ్చ సోమనారాయణ,తల్లీ లక్ష్మి, మరియు మచ్చ లక్ష్మయ్య కుమారుడు శ్రీకాంత్ మరియు మందుల ప్రశాంత్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి వారికి దైర్యం చెప్పారు.అదేవిధంగా కొడకండ్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జవ్వాజి వర కుమార్ సోమవారం మృతి చెందగా వారి భౌతిక దేహాన్ని సందర్శించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబాలకు అన్నివిధాలుగా అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హామీ ఇచ్చారు.వారితో మండలం పార్టీ అధ్యక్షుడు సింది రామోజీ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము,ఎఫ్ఎస్ సిఎస్ వైస్ చైర్మన్ మేటి సోమరాములు,మాజీ ఎంపీపీ దారావత్ జ్యోతి,పట్టణ అధ్యక్షుడు మసురం వెంకట నారాయణ,పాలకుర్తి నియోజక వర్గం సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ దేశగాని సతీష్ గౌడ్, మండలపార్టీ మహిళా అధక్షరాలు జక్కుల విజయమ్మ,మండల ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా మంగ్యా నాయక్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ బాబర్, ఎఫ్ఎస్ సిఎస్ డైరెక్టర్ తుకారాం, మాజీ సర్పంచ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు మందుల శిరీష -మల్లేష్,రాజకుమార్,సోమని, కటారి కృష్ణమూర్తి,వెంకన్న, వెంకన్న,సోమ్లా,కిషన్,షన్న,కుంచెం హరీష్,నరేష్,పి.సతీష్,యాదగిరి, కనకయ్య ,ఉపేందర్,శ్యాం,ప్రశాంత్ యాదగిరి,రావుల్,రణధీర్,శోభన్, ప్రవీణ్,శ్రీను, ప్రవీణ్,శ్రీనివాస్,నరేష్, రమేష్,లింగయ్య,శ్రీను,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు




కొడకండ్ల,డిసెంబర్17(అక్షరం న్యూస్):
పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల ప్రకారం బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్.కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త జవ్వాజి వరకుమార్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజున మరణించడం జరిగింది. విషయం తెలిసిన మండల పార్టీ అధ్యక్షులు వారి ఇంటికి వెళ్లి,పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబానికి మనోధైర్యం కల్పించినారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు ధర్మారపు బిక్షపతి,నూనె ముంతల సోమనరసయ్య,ధరావత్ రాజేష్ నాయక్,అందె యాకయ్య,పసునూరి మధుసూదన్,బత్తుల వెంకన్న,అందె మల్లేష్,పనస శ్రీనివాస్,అందె సోమయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా జిల్లా క్రాస్ కంట్రీ చంపియన్షిప్ ...



భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ మరియు జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త అధ్వర్యంలో పాల్వంచ ,చింతలచెరువు లేక్ మీద జరిగిన జిల్లా క్రాస్ కంట్రీ చంపియన్షిప్ ను 6 బటాలిన్ కమెండెంట్ శివ ప్రసాద రెడ్డి ఒలింపిక్ జండా ఊపి పరుగుపందెం ను ప్రారంభించారు. ఈ సందర్భముగా మాట్లడుతూ క్రీడలవలన పోలిస్ శాఖలో ఉద్యోగాల పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రములో కొత్వాల శ్రీనివాస రావు రాష్ట్ర మార్కెఫెడ్ చైర్మన్ మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల కు పెద్దపీట వేస్తుందని దానిలో భాగంగా సీఎం కప్ క్రీడలు ప్రతిష్టముగా నిర్వహిసిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అదికారి ఎం.పరంధామరెడ్డి విజేతలకు మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. జిల్లా కలెక్టరు జిటిష్ పటెల్ జిల్లా క్రీడలు అభివృద్ధి కి కృషి చేస్తున్నారని వారి అధ్వర్యంలో జిల్లా లో క్రీడల అభివృద్ధి వేగవంతం ఐయిందని అన్నారు .ఈ సభకు అధ్యక్షత వహించిన జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టరు జి .యుగంధరెడ్డి మాట్లాడుతూ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అన్ని క్రీడలను ఒక్క తాటిపై వచ్చి క్రీడల అభివృద్ధి వైపు పయనిస్తువని తెలిపారు.ఈ కార్యక్రము లో జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి కె.మహిధర్ జిల్లా టీం ఈ నెల 22 న నాగర్కర్నూర్ కు పంపుతామని తెలిపారు .ఈ కార్యక్రం లో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి ర్ .రాజెందర్ ప్రసాద ,జిల్లా అథ్లెటిక్స్ చిఎఫ్ కోచ్ పి .నాగేందర్ ,కోచ్ లు గిరి ప్రసాద ,ఇందు ,అక్బర్ ,వెంకట్ ,నాగరాజు క్రీడలు నిర్వహించారు.

## అనారోగ్యం తో వ్యక్తి మృతి



మహబూబాబాద్ జిల్లా/కొత్త గూడ/డిసెంబర్ 17 (అక్షరం న్యూస్) కొత్త గూడ మండలం లోని ఈశ్యగూడెం గ్రామానికి చెందిన యంసిపిఐ మాజీ సర్పంచ్ కుంజ ముత్తయ్య వయస్సు 75 అనారోగ్యం తో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి 7-30 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

## విద్యార్థిని లక్ష్మీ భవాని కీర్తికి మెరుగైన వైద్యం అందించాలి ..మాజీ ఎంపీ నామ డిమాండ్



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా బీసీ గురుకుల పాఠశాలలో చదువుతున్న లక్ష్మీ భవాని కీర్తి అనే విద్యార్థిని ఎలుకల దాడికి గురై గాయాలపాలైన ఘటనపై మంగళవారం ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని నామ డిమాండ్ చేశారు. గురుకుల హాస్టళ్లలో విద్యార్థులకు సరైన మౌలిక వసతులు, మంచి ఆహారం అందకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఎలుకలు కొరికి విద్యార్థులు ఆస్పత్రిపాలవడం అత్యంత బాధకరమని ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల హాస్టళ్లలో శుభ్రత, ఆహారం నాణ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హాస్టళ్లలో మౌలిక వసతులు మెరుగుపరచాలని, విద్యార్థుల కోసం పటిష్టమైన ఆరోగ్య భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు.

## పెన్షనర్ ప్రదాత ధరమ్ స్వరూప్ నకారాకు ఘన నివాళులు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )డిసెంబరు 17: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పెన్షనర్ దారులకు సంబంధించిన కార్యాలయంలో పెన్షనర్స్ డేను రిటైర్డ్ ఉద్యోగులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసి 17 డిసెంబర్ 1982న విజయం సాధించిన పెన్షన్ ప్రదాత ధరమ్ స్వరూప్ నకారా చిత్రపటానికి రిటైర్డ్ ఉద్యోగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పెన్షనర్లకు సాధించి పెట్టిన రాజ్యాంగ బద్ధమైన పెన్షన్ హక్కును కాపాడుకోవడమే మనం డిఎస్,నకారాకు ఇచ్చే ఘన నివాళి అని పెన్షన్దారుల ??సంఘం నాయకులు అన్నారు. కార్య క్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్రోజు రామస్వామి. ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య, సంఘం మండల నాయకులు గుండ వెంకటయ్య, మర్కాల చంద్రా రెడ్డి, దుబ్బాక యాదగిరి, పి.పరమాత్మ, కొన్నె అయిలయ్య, గూడవెంకట నారాయణ,రాములు,తాళ్లపల్లి నరహరి,ఆంజనేయులు, ఎం, నారాయణ,ఆంజనేయులు, చంద్రయ్య, మల్లయ్య,అప్జల్, మరికూకల యాదగిరి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికులు ముందస్తు అరెస్టు



నల్గొండ /అడవిదేవులపల్లి /డిసెంబర్ 17/ అక్షరం టౌన్ న్యూస్ :

చలో హైదరాబాద్ బయలుదేరిన గ్రామపంచాయతీ కార్మికులను అడ్డుకొని ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి. పిఆర్సి లో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలి. జీవో నెంబర్ 60లో పేర్కొన్న వేతనాలను కేటగిరీల వారీగా పంచాయతీ సిబ్బందికి నెలకు 15600 కారోబిల్, బిల్ కలెక్టర్లకు ఇతర స్కిల్డ్ వర్కర్లకు 19500 చెల్లించాలి. కారోబార్ బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా పదోన్నతి కల్పించాలి.మల్టి పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే క్యాటగిరి లను యధావిధిగా కొనసాగించాలి. కార్మికులకు కల్పిస్తున్న కనీస హక్కులు కూడా తమకు లేవని వేతనాల విషయంలోనూ చిన్నచూపు ఎదురు అవుతుందని పంచాయతీ కార్మికులు వాపోతున్నారు. నాలుగు నెలల నుండి జీతాలు కూడా ఇవ్వడం లేదని కుటుంబాన్ని ఎలా పోషించాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నామన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన హామీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అరెస్ట్ అయిన వారిలో పురం బాలకృష్ణ, కలకొండ సుశీల, మర్రి వేణు, జంగిలి శ్రీను, పసుపులేటి నాగరాజు, తమ్మెడ బోయిన మధుసూదన్, కలకొండ బంగారమ్మ, కోట విజయ, పోలేపల్లి మంగమ్మ, జొన్నలగడ్డ వెంకమ్మ, కోట్ల చిన్నసైదయ్య తదితరులు ఉన్నారు.

# సంక్షోభంలో గురుకుల సంక్షేమం..

- గురుకుల విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి..
- ప్రభుత్వ పాఠశాలల్లో అర్ధాఆకలి తో విద్యార్థులు..
- ఇంకెంతకాలం ఈ పురుగుల అన్నం....
- ఫుడ్ పాయిజన్ ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి.. ఏఐఎస్ఎఫ్



ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

సంక్షేమ గురుకుల పాఠశాలలు సంక్షోభంలోకి కోరుకుపోయాయని తక్షణమే గురుకుల పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని రఘునాథపాలెం గురుకుల బాలికల పాఠశాల తోపాటు మరికొన్ని గురుకుల పాఠశాలను ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో సందర్శించారు.ఈ సందర్భంగా మడుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్నప్పటికీ గురుకుల పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలలో. సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వ విద్య పట్ల దొంద వైఖరిన ప్రదర్శిస్తుందన్నారు.విద్యాశాఖ మంత్రి నీ కేటాయించకుండా విద్యారంగంపై సమీక్షా నిర్వహించకుండా ప్రభుత్వ విద్య ఎలా బలోపేతం అవుతుందని ఆయన ప్రశ్నించారు విద్యరంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని అయన ఆవేదన వ్యక్తం చేశారు పాఠశాలలుసంక్షేమ గురుకులాలు మధ్యాహ్న భోజనం లోనాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురై కొంతమంది విద్యార్థులు మరణిస్తున్నప్పటి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చలనం లేదన్నారు ఇంకెంతకాలం పురుగులను నీలచారు.అంటూ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా రోడ్లకి ఆందోళన బాట పడుతున్న ప్రభుత్వానికి కనికరం లేదా అని ప్రశ్నించారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించి సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు లేనియెడల అఖిల భారత విద్యార్థి సమాఖ్య విద్యార్థి ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నాగుల్ మీరా ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బుర్ర మనోజ్ వంశి రోహిత్ రాజు సాయి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తి వేయాలి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) డిసెంబరు 17: లగచర్ల రైతులపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే వారిని భేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల ఇన్చార్జీ వై.కుమార్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు,కార్యక్రమంలో ముసిపట్ల విజయ్,కొర్ర రాజేందర్, దుబ్బాక హరిష్, రఘురాం, మర్కాల మహేందర్, బాల్నే పరుశురాం, బాలరాజు, ముప్పిడి సాంబ, రోహిత్ సురుగురాజు తదితరులు పాల్గొన్నారు.

## అప్పులు భారం తో ఆత్మహత్య చేసుకున్న కోటపాడు రైతు భూపతి రావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.. తెలంగాణ రైతు సంఘం

- వ్యవసాయ శాఖ మంత్రి నియోజకవర్గంలో రెండు నెలల్లో ఇద్దరు రైతులు ఆత్మహత్య ..
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



ఖమ్మం/ వైరా డిసెంబర్ 17 (అక్షరంన్యూస్)

ఖమ్మం:- కోటపాడు గ్రామం లో అప్పులు భారం తో ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు గునిపిన్ని భూపతి రావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు భూపతి రావు కుటుంబాన్ని తెలంగాణ రైతు సంఘం జిల్లా బృందం పరామర్శించారు. కోటపాడు లో భూపతి రావు ఇంటివద్ద తల్లి తండ్రులు వెంకయ్య, పద్మా, భార్య సాయికుమారి, కుమారుడు కౌశిక్ ను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కౌలు రైతుల కు వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో అప్పులు అయి వడ్డీ భారం పడుతుంది అని అన్నారు, భూపతి రావు మిర్చి పంట సాగు చేయడం నాలుగు ఎకరాల విస్తీర్ణంలో మిర్చి ఎండి పోయింది, కౌలు తీసుకుని సాగుచేసిన మరో పది ఎకరాల మిర్చి పంట దిగుబడి వస్తుందో రాదో భయం, భారీ పెట్టుబడులు, మార్కెట్లో మిర్చి ధర రోజు రోజుకు తగ్గడం తో భూపతి రావు ఒత్తిడి కి గురి పచ్చని పంట పోలం లో పురుగుమందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడు ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూపతి రావు కుటుంబాన్ని అన్ని విధాలా అందుకోవాలని అన్నారు, వారి కుటుంబాన్నికి ఉన్న బ్యాంకు అప్పు ప్రభుత్వం పూర్తిగా రద్దు చేయాలని, ప్రైవేట్ అప్పులు చెల్లింపులకు ప్రభుత్వం ఆర్థిక సహకారం చేయాలని కోరారు.ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం లో రెండు నెలల్లో సమయం లో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్న పరిస్థితి నెలకొంది అని కౌలు రైతుల కు ప్రభుత్వం భరోసా కల్పించాలి అన్నారు, రైతు భీమా తోపాటు రైతు ఆత్మహత్య కి ప్రత్యేక ఆర్థిక సహాయం రైతు ఆత్మహత్య కుటుంబాలకు ప్రభుత్వం అందించాలని కోరారు. మార్కెట్లలో మిర్చి ధర తగ్గ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి క్వింటాళ్ల ఇరవై వేల రూపాయలు ధర నిర్ణయం చేసి ప్రభుత్వ సంస్థలు ద్వారా కొనుగోలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, వాసిరెడ్డి ప్రసాద్ సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ నవీన్ రెడ్డి, రాజేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609